RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



హైదరాబాద్ | 7 డిసెంబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:158



ప్రజాబలం

7 డిసెంబర్ 2025 ఆదివారం

# రష్యాతో భారత్ స్ట్రాంగ్ బంధం

ఎట్టకేలకు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ కు వచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలం విమానాశ్రయంలో ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో రష్యా .. భరాత్ పర్యటన వెనక అసలు ఉద్దేశ్యం అదేనా..భారత్ లో రష్యా అధ్యక్షుడి పర్యటన అజెండా ఏంటి? ఎలాంటి ఒప్పందాలు చేసుకోబోతున్నారు? ఇరుదేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండబోతున్నాయి? ఆసక్తికరంగా మారాయి. ప్రపంచ ముఖచిత్రంలో విప్లవాత్మక మార్పు? భారత్ శక్తి సామర్థ్యాలు నానాటికీ బలోపేతమవుతున్నాయి. పొరుగు దేశాలతో సన్నిహిత సంబంధాలు అద్భుతాన్ని ఆవిష్కరిస్తున్నాయి. తాజాగా రష్యాతో భారత్ సంబంధాలు మరింతగా బలోపేతం కాబోతున్నాయి. భారతదేశానికి అన్నిరకాలుగా సంపూర్ణ సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భరోసా ఇచ్చారు. ఆయనే స్వయంగా భారత్ లో పర్యటిస్తున్నారు. పుతిన్ రెండు రోజుల పర్యటన ఆత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. సవాళ్లను ఎదుర్కొని సమర్థవంతంగా రాణిస్తున్న భారత్ శతృ దేశాలపట్ల సింహస్వప్నం కాబోతోంది. శతృ మూకలను తుద ముట్టించేందుకు.. ఉగ్రవాదాన్ని కనుమరుగు చేసేందుకు?సుదర్శన చక్రం భారత్ కు దివ్యాస్త్రం కాబోతోంది. భారత్ వినాశనానికి ప్రయత్నించేవాళ్లను భూస్థాపితం చేయాలి. పగతో పొరుగు దేశస్తులు కుట్రచేస్తే అదే వాళ్లకు ఆఖరి రోజుకావాలి. శతృవుల కళ్లకు వాళ్ల చావు వాళ్లకే కనబడాలి ఉగ్రవాదంతో ఊగిపోయే దుర్మార్గులను కనుమరుగు చేయాలి.. ఇదీ భారత్ లక్ష్యం. దీనికి ప్రపంచంలోనే అంత్యంత శక్తివంతమైన రక్షణ క్షిపణులు అందించేందుకు రష్యా ముందుకొచ్చింది.ప్రపంచంలో వివిధ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ.. భారత్ – రష్యా బంధాలు ప్రత్యేకం అని చెప్పాలి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని అమెరికా ఆంక్షలు విధించి ఆర్థికంగా ఇబ్బందిపెట్టినా.. రష్యాతో అనుబంధాన్ని విడదీయరానిది. భారత్ పట్ల రష్యాకున్న సన్నిహిత సంబంధంతో కీలక భాగస్వామ్యాలతో ప్రపంచ దేశాలను వణికిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల భారత పర్యటనకు విచ్చేసారు. డిసెంబరు 4, 5 తేదీల్లో పుతిన్ పర్యటన ప్రత్యేకతను సంతరించుకుంది. రష్యన్ సైన్యం ఉక్రెయిన్‌ను ఆక్రమించడానికి కొన్ని నెలల ముందు, డిసెంబర్ 2021లో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించారు. ఎన్నో సవాళ్లు.. అగ్రరాజ్యం అమెరికా హెచ్చరికల నేపథ్యంలో తాజాగా పుతిన్ భారత్ ను సందర్శించారు. తాజా పర్యటనలో 23వ వార్షిక భారత్–రష్యా శిఖరాగ్ర సమావేశంలో పుతిన్ పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా సౌత్ బ్లాక్‌లో రష్యా అధ్యక్షుడికి రెడ్ కార్పెట్ స్వాగతం పలికేందుకు ఘనంగా ఏర్పాట్లు చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ.. రష్యాపర్యటనకు వెళ్లిన సమయంలో పుతిన్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతంతో రష్యా సైనిక బలగాలు గౌరవించాయి. ఇపుడు భారత్ కు వచ్చిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సంప్రదాయ నృత్యరీతులతో స్వాగతం పలికారు మోడీ. స్వయంగా పాలెం విమానాశ్రయంలో పుతిన్ ను స్వాగతం పలకడమే కాకుండా.. ఆత్మీయ ఆలిగంగనం చేశారు. అంతేకాదు పుతిన్ తన వెంట తెచ్చుకున్న కారులో కాకుండా మోడీ కారులో ఎక్కడం విశేషం. అపుడు పుతిన్ ఆతిథ్యానికి ఫిదా అయిన ప్రధాని నరేంద్రమోడీ.. తన అధికారిక నివాసం లోక్ కళ్యాణ్ మార్గ్ లో ఇపుడు ప్రత్యేకంగా ఆతిథ్య మిచ్చారు. భారత్, రష్యాల మధ్య స్నేహం నేటికీ బలంగా ఉంది. ప్రధాని మోదీ ప్రభుత్వం వచ్చాక ఇది మరిం బలపడిందనే చెప్పాలి. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచీ పుతిన్ తో మం? సంబంధాలను కలిగి ఉన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ మొదటిసారి రష్యా వెళ్ళారు ఆ సమయంలోనే పుతిన్ ఆయనకు అత్యంత గౌరవాన్ని ఇవ్వడమే కాకుండా ప్రత్యేకంగా కూడా చూసుకున్నారు. ఇరు దేశాధినేతలూ ఇప్పటికీ తమ మధ్య ఉన్న అనుబంధాన్ని అదే విధంగా మెయింటెయిన్ చేయడం గమనార్హం. వారిద్దరి మధ్యా బలమైన స్నేహానికి నిదర్శనమేరెండో రోజు పర్యటనలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే ఆత్మీయ విందును స్వీకరించారు.ప్రపంచ దేశాల్లో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ భారతదేశం–రష్యా మధ్య కొనసాగుతున్న దౌత్య సంబంధాలకు పుతిన్ పర్యటన ప్రతీకగా నిలవబోతోంది. రక్షణ సహకారం, వాణిజ్య ఒప్పందాలు, పౌర అణు భాగస్వామ్య అంశాలు కీలక అజెండాలో ఉన్నాయి. ఇరుదేశాల అధినేతలు పరస్పరం కీలక అంశాలపై చర్చించుకుని సముచిత నిర్ణయాలు తీసుకున్నారు. దేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఒప్పందాలు చేసుకోబోతున్నారు. ఇంధనం, పరిశ్రమ, అంతరిక్షం, వ్యవసాయం, ఇతర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా ఇరుదేశాలు చర్యలు తీసుకోబోతున్నాయి. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశం పైనా ప్రధాని నరేంద్ర మోడీతో పుతిన్ చర్చలు జరిపారు రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకునే చమురు పరిమాణం తాత్కాలికంగా తగ్గినప్పటికీ మాస్కో ఆ దేశానికి కీలక ఇంధన సరఫరాదారుగా కొనసాగించే విధంగా 25 ఒప్పందాలు చేసుకున్నారు.భారత్ – రష్యా దేశాల మధ్య జరిగే ద్వైపాక్షిక చర్చల ఎజెండాలో ఎస్–400, ఎస్‌యు–57 స్టెల్త్ యుద్ధ విమానాల డీల్స్ తప్పకుండా ఉంటాయని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్ స్పష్టం చేశారు. ఎస్‌యు–57 యుద్ధ విమానం ప్రపంచంలోనే అత్యుత్తమమైనది. ఇది అతిశయోక్తి కాదు. పుతిన్ భారత పర్యటనలో ఈ అంశం కూడా ఎజెండాలో ప్రాధాన్యత ఇచ్చారు. భారత్–రష్యా సంబంధాలపై అమెరికా ప్రభావం ఉండకూడదన్న అర్థం వచ్చేలా.. ద్వైపాక్షిక సంబంధాలపై బయటి ఒత్తిళ్ల జోక్యం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఇరు దేశాల మధ్య రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులు బలోపేతం కానున్నాయి. భారతీయ సాంకేతికత, మ్యాన్ పవర్ ను రష్యా వినియోగించుకునే అంశాలపై చర్చ జరగబోతోంది. భారతీయ నిపుణులు, సెమిస్కిల్డ్ నిపుణులను రష్యా విరివిగా వినియోగించుకోబోతోంది. నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ , ఆతిథ్య రంగాలలో పనిచేయడానికి వీలు కల్పించే లేబర్ మొబిలిటీ ఒప్పందంపై కూడా ఇరుపక్షాలు ఒప్పందం చేసుకున్నాయి.. 1962 తర్వాత భారత్ కు సోవియట్ యూనియన్ స్నేహ హస్తాన్ని చాచింది. ఆసియాలో తమ పట్టును పెంచుకునేందుకు దోహదపడింది. మొట్టమొదటగా 1960ల ప్రారంభంలో సోవియట్ యూనియన్ భారత్ కు మిగ్ 21 యుద్ధ విమానాలను అందించింది. ఇవే అప్పట్లో అత్యంత అధునాతన ఫైటర్ జెట్ లు. ఇది అప్పట్లో ఒక గేమ్ ఛేంజర్ గా నిరూపించబడింది. దీంతో పాటూ రష్యా తన యుద్ధ సాంకేతికతను కూడా బదిలీ చేసింది. ఇది భారత్ స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు దోహదపడింది. ఇలా ప్రతీసారి రష్యా, భారత కు అండగా నిలబడింది. అలాగే ఇండియా కడా సోవియట్ యూనియన్ స్నేహాన్ని ఎప్పటికప్పుడు కాపాడుకుంటూ వచ్చింది. 1971లో భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఒకవైపు బంగ్లాదేశ్ స్వతంత్ర యుద్ధం జరుగుతోంది. ఆ సమయంలో, అమెరికా దాని మిత్రదేశాలు పాకిస్తాన్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తున్నాయి. వాటి నౌకాదళం భారతదేశాన్ని బెదిరించడానికి బంగాళాఖాతం వైపు కదులుతోంది.ఒక రకమైన ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఆ సమయంలో రష్యా భారత్ కు అండగా నిలబడింది. భారీ రాజకీయ రిస్క్ తీసుకుని మరీ తన యుద్ధ నౌకలను భారత సరిహద్దుల్లో మోహరించింది. దీంతో అమెరికా నౌకాదళం వెనక్కు తగ్గాల్సి వచ్చింది. ఈ సంఘటన భారత ప్రజల హృదయాల్లో సోవియట్ యూనియన్ పట్ల అచంచలమైన నమ్మకం, గౌరవాన్ని నింపింది. అవసరం వచ్చినప్పుడు భారతదేశంతో ఏ దేశం బేషరతుగా నిలబడిందో ప్రపంచం చూసింది. ఈ సంఘటన కేవలం సైనిక దళాల గురించి మాత్రమే కాదు..ఇరు దేశాల లోతైన స్నేహాన్ని కూడా తెలియజేస్తుంది.

## వార్ వన్ సైడ్ అంటున్న కొటేరు నర్సిరెడ్డి

## చిమ్మపూడి గ్రామంలో విస్తృత ఇంటింటి ప్రచారంలో నర్సిరెడ్డి దూసుకెళ్తున్నారు









**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 06 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఖమ్మం నియోజకవర్గం పరిధిలో గల రఘునాథపాలెం మండలంలో గల చిమ్మపూడి గ్రామంలో మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ ఐ అభ్యర్థి కోటేరు నర్సిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో కార్యకర్తలు నాయకులు కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు ఈ సందరేగా నర్సిరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి దొరల నిరంకుశ పరిపాలన కొనసాగిందని అన్నారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పరిపాలన వచ్చిందని అదేవిధంగా చిమ్మపూడి గ్రామంలో నన్ను గెలిపించి ప్రజా పరిపాలన కొనసాగించాలని కోరారు ఇంటికి ఇంటికి తిరుగుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ ఫ్రీ బస్ ఇందిరమ్మ ఇళ్ళ రైతు భరోసా పంట బోనస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు నర్సిరెడ్డికి తో పాటు కుటుంబ సభ్యులకు కూడా ఇంటింటా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పరిపాలన పెట్టిన పథకాల గురించి కొటేరు నర్సిరెడ్డి ని గెలిపిస్తే చేసే కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రజలకి చైతన్య పరుస్తూ ముందుకు వెళ్తున్నారు మరియు వార్డు సభ్యులను పరిచయం చేస్తూ వారికి ఓటు వేయాలని కోరుకుంటూ ముందుకు వెళ్తున్నాడు కార్యక్రమంలో లచ్చిరెడ్డి కరుణాకర్ రెడ్డి వెంకన్న వీరయ్య కాంగ్రెస్ మండల నాయకులు యువజన నాయకులు బంధువులు స్నేహితులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 6 ఖండాలు 44 దేశాలు 154 మంది ప్రతినిధులు

# తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్

**ఎకనమిక్ సమ్మిట్**

**రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం**

**డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం**

**9న సాయంత్రం 6 గంటలకు ముగింపు**

**సమ్మిట్ ను ప్రారంభించనున్న గవర్నర్**

**8న 2.30 కి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతారు**

**మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



ఈ నెల 8, 9 తారీఖుల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబెల్ రైజింగ్ – 2025 సమ్మిట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఇది పూర్తిగా ఎకనమిక్ సమ్మిట్ అని ఆయన స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థను సాధించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నీతి అయోగ్, ఐఎస్బీ –హైదరాబాద్ సలహాలు సూచనలతో విజన్ డాక్యుమెంట్ రూపొందించడం జరిగిందన్నారు. ఈనెల 8 న మధ్యాహ్నం 1:30 కు తెలంగాణ గ్లోబెల్ రైజింగ్ 2025 సమ్మిట్ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ జిషు? దేవ్ వర్మ ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ఈ కార్యక్రమం నిర్వహించడం అత్యంత సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నాయకత్వంలోని మొత్తం కేబినెట్ అంతా కలిసి ఆలోచనలు చేసి విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంతర్జాయ స్థాయిలో పేరొందిన ఎకనమిస్టులు ప్రసంగిస్తారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

కార్యక్రమంలో మొదటి రోజు 8న అభిజిత్ బెనర్జీ, ట్రంప్ డైరెక్టర్ ఆఫ్ ట్రంప్–మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, శ్రీధర్ బాబు, కరా?టక డిప్యూటీ సిఎం డీ కె శివ కుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, కిరణ్ మజుందార్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నేను కూడా ప్రసంగిస్తానని భట్టి విక్రమార్క తెలిపారు. సమ్మిట్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 2.30 నిమిషాలకు కీలక ప్రసంగం చేస్తారని ఆయన చెప్పారు.

గ్లోబెల్ సమ్మిట్ లో అనంతరం పలు డిపార్ట్మెంట్ లకు సంబందించిన సెషన్స్ ఉంటాయని చెప్పారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 వరకు సెషన్ లు ప్రారంభం అవుతాయి. సెషన్ అంశం కి సంబంధించిన శాఖ మంత్రి... ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు పాల్గొంటారు. ఈ సెషన్స్ లో ఎక్స్ పర్ట్స్ పాల్గొంటారు. 9వ తేదీ కూడా ఇలాగే సెషన్స్ ఉంటాయి. ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు మొదలవుతాయి. సాయంత్రం 6 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుంది. ముగింపు కార్యక్రమంలో ఎవరెవరు పాల్గొంటారో తరువాత తెలియజేస్తామని చెప్పారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబెల్ సమ్మిట్ లో 6 ఖండాల్లోని 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు పాల్గొంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఒక్క అమెరికా నుంచే 46 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము. స్వయంగా అధికారులే వెళ్లి వారిని ఆహ్వానించడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను, సహచర మంత్రులు అందరం స్వయంగా వెళ్లి ముఖ్యులను ఆహ్వానించడం జరిగిందని భట్టి విక్రమార్క అన్నారు. అన్ని రాష్ట్రాలకు సమాచారం ఉండాలి అని.. అందరిని పిలవడం జరిగిందన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబెల్ సమ్మిట్ – 2025 అనేది ప్రత్యేక సమ్మిట్. ఇన్వెస్టర్లు రాష్ట్రానికి రావాలన్న సదుద్దేశంతో చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కి సంబంధించినదిగా ఆయన అభివరి?ంచారు. ఈ ఎకనమిక్ సమ్మిట్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎతంగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఎవరి స్థాయిలో వాళ్ళు సమ్మిట్ సక్సెస్ కి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎయిర్ లైన్స్ సమస్యకు వెసులుబాటు కలుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ముఖ్యమైన వారికి ఇబ్బంది తలెత్తితే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

# సామాన్యులకు న్యాయం కల్పించడం కోసమే సుప్రీం కోర్టు

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్



న్యూఢిల్లీ డిసెంబర్ 6 : సామాన్యులకు న్యాయం కల్పించడం కోసమే సుప్రీం కోర్టు అన్న బలమైన సందేశాన్ని పంపాలనుకుంటున్నామని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ శనివారం స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిర్దిష్ట సమయంలో త్వరగా పరిష్కరించడమే తన ప్రాధాన్యంగా ఆయన వెల్లడించారు. హిందుస్థాన్ టైమ్స్ నాయకత్వ సదస్సులో సామాన్యులకు న్యాయం అందుబాటులోకి రావలసిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. న్యాయపరమైన ఖర్చులు ఎలా తగ్గించాలి ? వ్యాజ్యాల పరిష్కారానికి సహేతుకమైన కాలపరిమితిని ఎలా నిర?యించాలి? అన్నవే తన ప్రాధాన్యంగా పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రత గురించి అడగ్గా, రాజ్యాంగంలో అధికార విభజన ఎలా జరిగిందో ప్రస్తావించారు. ప్రభుత్వశాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల పాత్రలను రాజ్యాంగం చక్కగా నిర్వచించిందని వివరించారు. ఒకదానిపై మరొకటి అతిక్రమించే అతివ్యాప్తి లేదన్నారు. కొన్ని వ్యాజ్యాల ప్రాధాన్యతతో సహా రానున్న రోజుల్లో సుప్రీం కోర్టులో కొన్ని సంస్కరణలు రావలసి ఉందన్నారు. డిజిటల్ అరెస్ట్, సైబర్ క్రైమ్స్ వంటి కేసులను ఉదహరిస్తూ న్యాయవ్యవస్థ కొత్త సవాళ్లను ఎదుర్కొంటోందని , అందువల్ల న్యాయవ్యవస్థ అప్‌డేట్ కావలసి ఉందన్నారు. నాణ్యమైన న్యాయసహాయం అందించడానికి దేశ వ్యాప్తంగా భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించవలసి ఉందని, ఈమేరకు ఎవరికైతే సహాయం అవసరమో వారికి

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



హైదరాబాద్ 7 డిసెంబర్ 2025 ఆదివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:158

# విద్య, వైద్య రంగాల్లో నంబర్ 1 గా

# తెలంగాణ



**నల్గొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** రాబోయే రోజుల్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే మాడల్‌ను ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వరి ఉత్పత్తి, శాంతి భద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య, వైద్య రంగాల్లో నంబర్ 1 గా ఉన్న తెలంగాణను భవిష్యత్తులో మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

'ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి గారు ప్రసంగిస్తూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో, రాష్ట్రంలో అభివ ృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న తీరును, భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరిస్తున్నట్టు చెప్పారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో వంద దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఆ సదస్సులో తెలంగాణ అభివ ృద్ధి మాడల్‌ను ఆవిష్కరించడమే కాకుండా భవిష్యత్తులో రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథాన నడిపించే వ్యూహాలను ప్రకటిస్తామన్నారు.

"రాష్ట్రంలో పేదవారందరికీ అత్యుత్తమ సంక్షేమ పథకాలను అందిస్తున్నాం. పేదవారి ఆకలిని తీర్చినప్పుడే సంక్షేమ పథకాలకు సార్థకత ఉంటుంది. తెలంగాణలో నిరుపేదలకు ఇస్తున్న సన్నబియ్యం దేశంలోని ఏ ఇతర రాష్ట్రాల్లో ఇవ్వడం లేదు. సన్నబియ్యం పంపిణీలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది.

పేదవారిని ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో అదనంగా మరో 25 వేల ఇండ్లను మంజూరు చేశాం.

గిరిజన, ఆదివాసీల కోసం అతిపెద్ద సేవాలాల్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసి ఒక పుణ్యక్షేత్రంగా అభివ ృద్ధి చేసుకుందాం. ఉత్తమ పార్లమెంటేరియన్ ఎస్ జైపాల్ రెడ్డి గచదువుకున్న పాఠశాల అభివ ృద్ధి కోసం 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తాం. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివ ృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం. దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. పదేండ్ల పాటు పడావు పెట్టిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. అన్ని రకాలుగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేస్తాం. నెలాఖరులోపు సంబంధిత మంత్రులను జిల్లాకు పంపించి అభివ ృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష చేయిస్తా.." అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ పర్యటన ఈ సందర్భంగా దేవరకొండలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులు..

13 కోట్ల రూపాయలతో దేవరకొండ మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణం.

2.5 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు.

50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సీసీ డ్రైన్లు.

2 కోట్ల రూపాయలతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ - అభివ ృద్ధి పనులు.

2 కోట్ల రూపాయలతో బీఎన్ఆర్ పార్క్ అభివ ృద్ధి పనులు.

11.33 కోట్ల రూపాయల మేరకు బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళలా సంఘాలకు అందజేత.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు తగిన స్థాయిలో ఏర్పాట్లు ఉండాలి...

**సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయండి..**

**అతిథులు, సంస్థల ప్రతినిధులకు తగిన వసతులు కల్పించాలి...**

**ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**గంటకుపైగా ప్రాంగణాన్ని కుణ్ణంగా పరిశీలించిన సీఎం**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**(భారత్ ఫ్యూచర్ సిటీ: అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు వేదిక కానున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. తొలుత హెలీకాప్టర్ నుంచి ఏరియల్ వ్యూ ద్వారా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి ప్రతి హాల్‌ను పరిశీలించారు. వివిధ సదస్సులు, స్టాళ్ల కోసం ఏర్పాటు చేసిన హాళ్లను నిశితంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ పునరుజ్జీవనం.... ఇతర కార్యక్రమాలకు సంబంధించి ప్రదర్శించనున్న డిజిటల్ స్క్రీనింగ్ ను వీక్షించారు. సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సమ్మిట్‌కు హాజరవుతున్నందున వారికి స్వాగత ఏర్పాట్లు, వసతి, ఇతర సదుపాయాల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సీఎం అధికారులకు సూచించారు. సీటింగ్, ఫైర్ సేఫ్టీ, వాహన రాకపోకలు, ఇంటర్నెట్ ఇలా ప్రతి అంశంలో తీసుకున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాంగణం మొత్తాన్ని గంటకుపైగా కలియతిరిగారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కుందూరు జయ్‌వీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మ్రహేష్ కుమార్ గౌడ్ శనివారం కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయాన్ని దర్శించారు.
స్వామివారి దర్శనం అనంతరం మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పురోహితులు టీపీసీసీ అధ్యక్షులను ఆత్మీయంగా స్వాగతించి తీర్థప్రసాదాలు అందజేశారు.





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మీనాక్షి నటరాజన్ తో పార్టీ శ్రేణుల తో వివిధ ప్రజా సంబంధిత, పార్టీ కార్యక్రమాలలో సమన్వయపడుటకు,రోజు వారి కార్యక్రమంలలో సహాయపడుటకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గారిచే 1) టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,కొప్పుల ప్రవీణ్ కుమార్,
2. టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ గంప వేణు గోపాల్ లని నియామకం చేసారు.
ఈ సందర్భంగా తమ పై ఉంచిన నమ్మకం, బాధ్యత ని పాటిస్తాం అని కొప్పుల ప్రవీణ్ కుమార్, గంప వేణుగోపాల్ లు తెలుపుతూ, అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఇంచార్జి మీనాక్షి నట రాజన్ కి ధన్యవాదములు తెలిపారు.

# 2029 ఎన్నికల కోసం వ్యూహరచనలు



కడప డిసెంబర్ 6 జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహాలను రూపొందిస్తున్నారు. అది కూడా ఇక్కడ కాదు. పక్క రాష్ట్రంలో ఉండి 2029 ఎన్నికల్లో ఎలా గెలుపొందాలి అనే దానిపై వ్యూహరచన చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరులోనే గడుపుతున్నారు. వారంలో మూడు రోజులపాటు తాడేపల్లికి వస్తున్నారు. మధ్యలో విదేశీ పర్యటనలతో పాటు విపత్తులు సమయంలో మాత్రం తాడేపల్లి ముఖం చూడడం లేదు. కానీ ఇటీవల మాత్రం తాడేపల్లి వస్తున్న క్రమంలో పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బెంగళూరు బయలుదేరే వెళ్లే ముందు ప్రెస్ మీట్ పెడుతున్నారు. అందులో వారాంతపు అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ మాట్లాడుతున్నారు. అయితే ప్రభుత్వ వైఫల్యాలు కంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలకి ఎక్కువగా పరిమితం అవుతున్నారు. లోకేష్ ను ప్రమోట్ చేస్తున్నారు అంటూ కొన్ని రకాల విమర్శలు అయితే చేస్తున్నారు. కానీ బెంగళూరులోనే ఎక్కువగా గడుపుతుండడం పై సొంత పార్టీ శ్రేణుల్లో కూడా విస్మయం వ్యక్తం అవుతుంది.పార్ట్ టైం నేతలు అంటూ చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేసేవారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఆయన చేస్తోంది కూడా అదే. 2019 నుంచి 2024 మధ్య చంద్రబాబు తో పాటు పవన్ ఎక్కువగా హైదరాబాదు నుంచి వచ్చేవారు. దానిని గుర్తు చేస్తూ పార్ట్ టైం లీడర్స్ అంటూ వ్యాఖ్యానించేవారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఇప్పుడు అదే జగన్మోహన్ రెడ్డి బెంగళూరులోని ఎలహంక ప్యాలెస్ విడిచి పెట్టడం లేదు. అయితే అక్కడ ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు ఆ మధ్యలో ప్రచారం సాగింది. ఎందుకంటే అక్కడ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కూడా. అందుకే అప్పట్లో అలా ప్రచారం సాగింది. అయితే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమంత బాగాలేదు. అందుకే జగన్మోహన్ రెడ్డి డీకే శివకుమార్ ద్వారా చేసిన ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. అందుకే ఇప్పుడు సొంత అజెండాతో ముందుకు వెళుతున్నట్లు సమాచారం.బెంగళూరు యలహంక ప్యాలెస్ కునేషనల్ మీడియా ప్రతినిధులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాదాపు పేరు మోసిన మీడియా ఛానల్ ప్రతినిధులు ఎక్కువగా వస్తున్నట్లు బెంగళూరు వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 2019 నుంచి 2024 మధ్య ఎక్కువగా జగన్మోహన్ రెడ్డి నేషనల్ మీడియాతోనే టచ్ లో ఉండేవారు. ఓ పేరు మోసిన ఛానల్ అయితే ప్యాకేజీ ఇచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అందుకే 2024 ఎన్నికల వరకు ఎటువంటి సర్వే నేషనల్ మీడియా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు ఇచ్చేవి. కానీ ఎన్నికల ముంగిట వాటి పరిస్థితి మారింది. ఎందుకంటే ప్రజాభిప్రాయం చెప్పాలి. లేకుంటే క్రెడిబిలిటీ దెబ్బతింటుంది. అందుకే వాస్తవ ఫలితాలు అప్పట్లో ఇచ్చాయి నేషనల్ మీడియా సంస్థలు. అయితే ఇప్పుడు అదే నేషనల్ మీడియా సంస్థలు ఎలాహంక ప్యాలెస్ కు క్యూ కడుతుండడంతో.. తప్పకుండా అనుకూల ఫలితాలతో సర్వే లు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ రెండేళ్ల కూటమి పాలనపై ఫలితాలు వెల్లడించినా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనితీరు మెరుగుపడిందని చెప్పినా అది యలహంక ప్యాలెస్ ఒప్పందాలేనని స్పష్టమవుతుంది.

# బుగ్గన నుంచి ధర్మాన వరకూ అందరూ సైలెంట్

కర్నూలు, డిసెంబర్ 6, ఏపీలో అధికార పార్టీ అగ్రనేతలు తమ ఎమ్మెల్యేలను దారిన పెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ అలాంటి రాజకీయ పరిస్థితుల్ని క్యాష్ చేసుకునే పరిస్థితుల్లోలేదు. 2024 ఎన్నికల్లో ఊహించని ఓటమి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్ట్ టైమ్ రాజకీయాలు చేస్తున్నారు. బెంగళూరుకు స్థిరనివాసం మార్చారు. వారానికి రెండు, మూడు రోజులే తాడేపల్లికి వస్తున్నారు. సీనియర్ నేతలు కూడా అలాగే ఉన్నారు. కొంత మంది ప్రెస్ మీట్లకు పరిమితమైతే చాలా మంది ఆ పని కూడా చేయడం లేదు. దీంతో వైసీపీ రాజకీయం పూర్తి స్తబ్దుగా మారిపోయింది. పార్టీ ఓడిపోయాక.. కొంత మంది నేతలు పార్టీ వీడిపోయారు. పార్టీలో ఉన్న వారు యాక్టివ్ గా లేరు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి, అయోధ్య రామిరెడ్డి, ధర్మాన సహా ఎవరూ రాజకీయాలు చేయడం లేదు. బొత్స సత్యనారాయణ అప్పుడప్పుడు మీడియా సమావేశాలు పెడుతున్నారు. దీనికి కారణం జగన్ తీరేనని పార్టీ నేతలు చెబుతున్నారు. అధికారంలో ఉన్న సమయంలో ఎవరి సూచనలను తీసుకోలేదు. కనీసం ఫీడ్ బ్యాక్ కూడా తీసుకోలేదు. ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకోవడంతో పార్టీ ఘోరంగా దెబ్బతిన్నది. సీనియర్ నేతలు కూడా జగన్ పరిపాలన తీరుతో నొచ్చుకున్నారు. అందుకే తర్వాత సైలెంట్ అయ్యారు. వైసీపీలో సీనియర్ నేతలు బయటకు రావడం లేదని పార్టీ కార్యక్రమాలను పట్టించుకోవడం ఇటీవల జగన్ తాడేపల్లికి పిలిపించుకుని క్లాస్ పీకుతున్నారన్న ప్రచారం జరిగింది. అయితే అలాంటి నేతలు నోరు మెదిపితే కేసులు పడతాయేమోనని ఆందోళన చెందుతున్నారు. జోగి రమేష్ నుంచి రోజా వరకూ అందరి కథ అదే. జోగి రమేష్ కొన్నాళ్లు జైలుకెళ్లకుండా పోరాడారు కానీ తర్వాత తప్ప లేదు. కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్ ఇలా నోరున్నా నెతలంతా ఇప్పుడు వీలైనంత మౌనం పాటిస్తున్నారు. పేర్నినానితో పాటు అంబటి రాంబాబు మాత్రమే ఎక్కువగా మీడియా ముందుకు వస్తున్నారు. వీరంతా గతంలో టీడీపీ నేతల్ని ఇష్టం వచ్చినట్లుగా తిట్టిన వారే. వైఎస్ఆర్‌సీపీలో సీనియర్ నేతల చురుకుతనం లేకపోవడానికి మరో ప్రధాన కారణం సజ్జల రామకృష్ణారెడ్డి పెత్తనం. జగన్ చుట్టూ ‘ కోటరీ ఉందని .. వారే నిర్ణయాలు తీసుకుంటూ, సీనియర్ నేతలు, కార్యకర్తలు జగన్‌ను కలవకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. ఈ కోటరీకి నాయకుడు సజ్జల అని చెబుతారు. పార్టీ పరమైన నిర్ణయాలను జగన్ పట్టించుకోవడం లేదు.

అంతా సజ్జలే చేస్తున్నారు. సజ్జల ఆదేశాలను తాము పాటించడం ఏమిటని సీనియర్ నేతలు కార్యక్రమాలు తగ్గించుకున్నారు. పార్టీ అధినేత జగన్ గతంలోజిల్లాలు పర్యటిస్తామని చెప్పారు.కానీ ఇప్పుడు అలాంటి ఆలోచనలు పెట్టుకోవడం లేదు. జగన్ పార్ట్ టైమ్ గా రాష్ట్రానికి వచ్చి పోతూంటే..తాము మాత్రం ఎందుకు కష్టపడాలని సీనియర్లు అనుకుంటున్నారు. వారందరికీ జగన్ మళ్లీ పూర్తి స్థాయి రాజకీయాలు చేస్తేనే ధైర్యం వస్తుంది. కానీ జగన్ పాదయాత్ర వరకూ మళ్లీ పూర్తి స్థాయి రాజకీయాలు చేసే అవకాశాల్లేవని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

# టీడీపీ వశమైన మండలి

విజయవాడ డిసెంబర్ 6, ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ కూటమి పావులు కదుపుతోంది. ఇటువంటి సమయంలో శాసనమండలిలో ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం వైపు శాసనమండలి చైర్మన్ మొగ్గు చూపుతున్నారు. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. దానికి కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనమండలి చైర్మన్. ఆ రాజీనామాలు ఆమోదిస్తే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గుతుంది. మరికొందరు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించి శాసనమండలిని తమ వైపు తిప్పుకోనుంది కూటమి ప్రభుత్వం. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరింత డ్యామేజ్ జరుగుతుంది. ఇన్ని రోజులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాలను ఆమోదించక పోవడానికి అదే కారణం. కోర్టు జోక్యంతో ఇప్పుడు ఓ అయిదుగురు రాజీనామాలకు చైర్మన్ ఆమోదం తెలిపారు. అయితే జాకీయాఖానం రాజీనామాతో పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో ఆమె ఉపసహరించుకున్నారు. ఎందుకంటే ఆమెకు మరో ఆరు నెలల మాత్రమే పదవీకాలం ఉంది. ఆమె రాజీనామా చేసిన ఉప ఎన్నిక రాదట.శాసనమండలి ద్వారా రాజకీయాలను చేయాలనుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే ఆ పార్టీకి శాసనమండలిలో బలం ఉంది.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైన నాటికి శాసనమండలిలో ఆ పార్టీకి ఉన్న బలం 38 మంది ఎమ్మెల్సీలు. కానీ ఈ 18 నెలల కాలంలో ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు పదవీ విరమణ చేశారు. దీంతో వైసిపి బలం 32 కు చేరుకుంది. అయితే తాజాగా ఈ ఐదుగురు ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదంతో ఆ సంఖ్య 27కు చేరుకొనుంది. అయితే ఇదే అదునుగా మరో నాలుగురు ఐదుగురు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయిస్తే.. కూటమి బలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కంటే అధిగమిస్తుంది. ఆ మరు క్షణం మాత్రం శాసనమండలి కూటమి వశం అవుతుందిశాసనమండలి చైర్మన్గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోసేన్ రాజు ఉన్నారు. ఆయన పదవీకాలం 2028 చివరి వరకు ఉంది. ఆపై శాసనమండలి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. ఆ బలం చెక్కుచెదరకూడదని వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించలేదు మోసేన్ రాజు. ఆయన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేత. అయితే కూటమికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెక్ పెట్టేందుకు శాసనమండలి నివేదికగా చేసుకుంది.

అందుకే శాసనమండలి పై ఫుల్ ఫోకస్ పెట్టింది కూటమి. ఈ ఐదుగురు రాజీనామాను అధికారికంగా ఆమోదించిన మరుక్షణం మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామా చేసే అవకాశం ఉంది. వారి రాజీనామాలను సైతం ఆమోదిస్తే శాసనమండలిని చేజిక్కించుకోనుంది తెలుగుదేశం కూటమి. అయితే మున్ముందు రాజకీయ పరిణామాలు మరింత ముదిరే అవకాశాలు మాత్రం ఉన్నాయి.

# ఉభయ గోదావరి జిల్లాల్లో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

ఏలూరు,డిసెంబర్ 6, వైసీపీ ప్రభుత్వంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఉభయ గోదావరి జిల్లాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ప్రోసెసింగ్ చేసి ఆపై కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని సీజ్ కూడా చేయించారు. చాలా చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయించారు. కానీ రేషన్ బియ్యం ఎక్కడో అక్కడ అధికారుల దాడుల్లో చిక్కుతూనే ఉంది. ఊళ్లు దాటి చేరాల్సిన చోటకి యధేచ్ఛగా తరలిపోతోంది. ఇటీవల కాలంలో ప్రజల నుంచి వచ్చిన సమాచారంతో పలు చోట్ల టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం దొరికింది.రాజోలు మండలం తాటిపాక గ్రామంలో అశోక్ లేలాండ్ వ్యానులో మండపేటకు అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. రేషన్ డీలర్ సత్యనారాయణ వద్ద నుంచి ఈ వ్యాను బియ్యం లోడుతో బయలుదేరగా అడ్డుకుని పీడీఎస్ బియ్యంగా నిర్ధారించారు. పీడీఎస్ బియ్యం లోడుతో ఉన్న వ్యాన్ సీజ్ చేసిన పోలీసులు రేషన్ డీలర్ సత్యనారాయణ, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎటువంటి పటిష్ట చర్యలు తీసుకుంటున్నప్పటికీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ప్రముఖంగా రేషన్ డీలర్లు పాత్ర చాలా కీలకంగా ఉందని ఇటీవల జరిగిన ఘటనల్లో స్పష్టం అవుతోంది. రేషన్ డిపోలకు వచ్చిన సరకును ఈ పోస్ యంత్రాల ద్వారా కార్డుదారుని వేలి ముద్రలను తీసుకుని రేషన్ ఇవ్వాల్సి ఉండగా చాలా మంది రేషన్ బియ్యం తినక ఎంతో కొంతకు రేషన్ డీలరుకు విక్రయించేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ బియ్యాన్ని పెద్ద మొత్తంలో కూడబెట్టి ఇలా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించే ముఠాకు లాభానికి అమ్ముకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టడానికి కొంత మంది కార్డు దారులు పరోక్షంగా ప్రోత్సాహం అందిస్తుండగా ఇదే అదనుగా తక్కువ ధరకు కొనుగోలుచేసిన బియ్యాన్ని అధిక రేట్లకు అమ్ముకుంటున్న కొంత మంది రేషన్ డీలర్లు కూడా కారణంగా నిలుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..పీడీఎస్ బియ్యం పట్టుబడ్డ వారిపై 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. ఈ సెక్షన్లపై నమోదైన కేసుల్లో చాలా మంది చాలా సునాయాసంగా బయట పడగలగడం వల్ల బయటకు వచ్చి మళ్లీ ఇదే అక్రమ మార్గంలో వెళ్తున్నారు. అందుకే చాలా మంది పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో పట్టుబడ్డ వారిలో ఎక్కువగా పాత నేరస్తులే ఉండడం పరిపాటిగా మారింది. గతంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ సందర్భంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈతరహా చట్టాల అమలుతోనే ఎంతో కొంత పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కట్టడి అయ్యే అవకాశాలున్నాయని, లేకపోతే అక్రమ మార్గంలో తరలిపోతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డకట్ట వేయలేమని పలువురు హితవు పలుకుతున్నారు..

# శాసించే స్థాయికి ఎదిగేందుకు ప్లాన్

గుంటూరు, డిసెంబర్ 6, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కూటమి ప్రభుత్వంలో పదవులను యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో ఆయన ఉన్నట్లు కనపడుతుంది. ఈసారి గతం కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సన్నద్ధమవుతున్నారు. అందుకే వరసగా జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. తనకున్న ఇమేజ్ తో పాటు పార్టీ బలగాన్ని కూడా పెంచుకుంటే నియోజకవర్గాలను వీలయినన్ని ఎక్కువ సంఖ్యలో తీసుకుని ప్రభుత్వంలో బలంగా మారేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆయన వ్యవహారశైలితో కనపడుతుంది.మౌనంగా ఉంటూ తన పని తాను చేసుకుంటూ పోతూనే ఉప ముఖ్యమంత్రిగా జిల్లాలతో పాటు జనసేనకు పట్టున్న ప్రాంతాల్లో ఈసారి ఖచ్చితంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచి మొదలు పెడితే కానీ అప్పటికి అభ్యర్థులను ఖరారు చేయడంతో పాటు నమ్మకమైన నేతలు, క్యాడర్ మెచ్చిన లీడర్లు దొరకరు. అందుకోసం పవన్ కల్యాణ్ నియోజకవర్గాల వారీగా నివేదికలను తెప్పించుకుని తనకు సమయం దొరికినప్పుడల్లా వాటిని అధ్యయనం చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలు మాత్రమే కాకుండా కోస్తా జిల్లాలు, రాయలసీమలోని చిత్తూరు జిల్లాలోనూ పాగా వేయాలని చూస్తున్నారు.అందుకు అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని నిర్ణయించారు. అందుకే ముందుగా పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలకు చెక్ పెట్టే ప్రయత్నంలో ఉన్నారు. ఇందుకోసం విభేదాలను పరిష్కరించడానికి పదకొండు మందితో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వారే విభేదాలను పరిష్కరించుకుని ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయాలని చూస్తున్నారు. ప్రభుత్వంపై ఏమాత్రం వ్యతిరేకత ఉన్నా అది ప్రధాన పక్షమైన టీడీపీపై పడుతుందని, జనసేనపై తక్కువ ప్రభావం చూపుతుందని ఆయన అంచనా వేస్తున్నట్లుంది. అందుకే ఏ విషయంలోనూ పెద్దగా స్పందించకుండా తన శాఖల విషయంలోనే ఆయన ఎక్కువగా స్పందిస్తున్నారు.

మరొకవైపు పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. మరి 2029 ఎన్నికల నాటికి పవన్ వ్యూహం ఏ మేరకు పనిచేస్తుందన్నది చూడాలి.

# డోనర్స్.. షాకిచ్చారు...

విజయవాడ, డిసెంబర్ 6, ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, వైసీపీకి విరాళాలు భారీగా తగ్గాయి. వైసీపీకి కూడా అంతే స్థాయిలో తగ్గాయి. 2024 లో జరిగిన ఎన్నికల ఫలితాల తర్వాత కూడా ఈ రెండు పార్టీల విషయంలో విరాళాలు భారీగా తగ్గడంపై పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి అధికమొత్తంలో విరాళాలు అందుతాయి. కొంత మొత్తం ఎలక్ట్రోరల్ బాండ్స్ రూపంలో నూ లభిస్తాయి. అయితే 2024 జూన్ నెలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటకీ విరాళాలు తగ్గాయి. అదేసమయంలో మిత్ర పక్షంగా ఉన్న జనసేనకు 25.33 కోట్ల రూపాయలు అందాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే టిడిపి విరాళాలు తగ్గినట్లు కనిపిస్తుంది. ప్రముఖ ఫార్మా కంపెనీ నాట్కో రెండు పార్టీలకూ ప్రధానంగా విరాళాలను అందించింది.రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి గత ఆర్థిక సంవత్సరంలో 83 కోట్లకు పైగా విరాళాలు వచ్చాయి. అంతకుముందు ఏడాది ఈ మొత్తం 100 కోట్ల రూపాయలకు పైగా ఉంది. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం గణాంకాలు వెల్లడించాయి. పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ భాగస్వామిగా ఉన్న పవన్ కల్యాణ్ నేతృత్వం వహిస్తున్న జనసేన పార్టీకి 2024?25లో 25.33 కోట్లకు పైగా విరాళాలు పొందినట్లు తెలిపింది. ఫార్మా సంస్థ నాట్కో విరాళాల్లో ఎక్కువ మొత్తాన్ని విరాళం రూపంలో అందించింది. నాట్కో సంస్థ తెలుగుదేశం పార్టీకి ఏడు కోట్ల రూపాయలు, జనసేనకు 1.5 కోట్ల రూపాయలను విరాళంగా అందించింది.మరోవైపు తెలుగుదేశం పార్టీకి 2023?24లో మొత్తం 100 కోట్లకు పైగా పొందగా, అందులో 33 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వచ్చాయి. విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 2024?25లో మొత్తం 140 కోట్లకు పైగా విరాళం రూపంలో దక్కాయి. అందులో 113 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల మార్గంలో వచ్చాయి. నాట్కో ఫార్మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా 10 కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చింది. గత జూన్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ భారీ ఓటమి చవిచూసిన తర్వాత, ఈ పార్టీకి వచ్చిన మొత్త విరాళాలు 3.94 కోట్ల రూపాయలకే పరిమితమయ్యాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీకి 126 కోట్ల రూపాయలు విరాళం తగ్గడం విశేషం. అందుకు ప్రధాన కారణం అధికారంలో లేకపోవడమే.

# గ్రామాల్లో పొలిటికల్ హీట్...

హైదరాబాద్, డిసెంబర్ 6, సర్పంచ్ ఎన్నికల మూడో విడత నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. రాజకీయ పార్టీలు అన్ని పంచాయ తీల్లో తమ గెలుపు గుర్రాలను బరిలోకి దించాయి. ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద యథావిధిగా ఉంది. వీరే కాకుండా ఇండిపెండెంట్లుగా మరికొందరు పోటీలో నిలబడ్డారు. వీరితో నామినేషన్లను ఎలా ఉపసంహరింపజేయాలన్న దానిపై ముఖ్య అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.రెబల్స్కు, స్వతంత్ర అభ్యర్థులకు తాయిలాల ఆశ చూపేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం అభ్యర్థులకు పెద్ద టాస్కా మారింది. ఓటర్లు దేనికి లొంగుతారో, వారిని ఎలా ప్రలోభాలకు గురిచేయా లన్న ఆలోచనలో మునిగిపోయారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొత్తం 75 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి.వీటిలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఓటరు మహాశయులను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. గెలుపే ధ్యేయంగా ర్యాలీలు తీస్తూ తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో చతుర్ముఖ పోటీ ఉండే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటాలనుకుంటున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల సింబల్స్ ఉండనప్పటికీ... రాజకీయ వేడి మాత్రం ఖాయంగా ఉంది. ఆయా పార్టీలకు బలమైన పునాదులున్న గ్రామాల్లో విజయమే లక్ష్యంగా అభ్యర్థులను రంగంలోకి దించారు. ఆరుట్ల, పోల్కంపల్లి, రాయపోల్, తులేకలాన్, తులేఖుర్దు, మేడిపల్లి, నందివనపర్తి, లోయపల్లి, రంగాపూర్, జాపాల వంటి గ్రామాల్లో హోరాహోరీ పోరు ఉండనుంది.కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్, మరికొన్ని గ్రామాల్లో బీజేపీ వర్సెస్ సీపీఎం మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూ ర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి.సర్పంచ్ ఎన్నికల్లో మహిళలకే ప్రభుత్వం పెద్దపీట వేసింది. దాదాపు మెజార్టీ గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల విషయంలో మహిళలకే ప్రాధాన్యం దక్కింది. అన్ని పార్టీలు ఈసారి సింహభాగం యువతకే టికెట్లు కేటాయించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు యువ రక్తానికే

# ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ

అమలాపురం, డిసెంబర్ 6, ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. డాలర్ల పంటగా పేరు గడించిన ఆక్వా పరిశ్రమ వరుస ఇబ్బందులతో సతమతమవుతోంది. దేశంలో రాష్ట్రానికి అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెడుతోన్న ఆక్వా పరిశ్రమ మొత్తం మీద నష్టాల ఊబిలోకి వెళ్తోంది. మొన్నటి వరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాదిన టారీఫ్ బాదుడుకు కుదేలైన ఏపీలోని ఆక్వా రంగం. ఎక్స్ ఫోర్టర్ల సిండికేట్‌కు మరింత నష్టపోయి లబోదిబో మంటోంది. ఇప్పుడు అనుకూలించని వాతావరణం మరో రకంగా దెబ్బతీసింది. నాణ్యత లేని సీడ్‌ను అంటగట్టిన హేచరీల నిర్వాకానికి ఆక్వా రైతులు మరింత నష్టాల ఊబిలోకి వెళ్లిపోయే పరిస్థితి దాపురించింది. నాణ్యత లేని సీడ్ కారణంగా రోజులు గడుస్తున్నా రొయ్యల ఎదుగుదల్లో ఎటువంటి మార్పు లేకపోగా పెట్టుబడి మాత్రం నీళ్లలో పోసినట్టుంది. నాసీరకం సీడ్‌ను చెరువుల్లో వేయడం ద్వారా పెట్టిన పెట్టుబడితోపాటు పంటకాల వ్యవధి నష్టపోతుండగా ఈ వైరస్ మూలాలు తొలగించుకునేందుకు డిస్ ఇన్ఫెక్షన్ ఖర్చుకు మరో రూ.30వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు..

అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆక్వా రైతులకు ఇప్పుడు పిడుగులాంటి నిజం తెలిసి లబోదిబో మంటున్నారు. ఎన్నో ఆశలతో చెరువుల్లో సీడ్ వేసిన రైతులకు 40 రోజుల నుంచి 60 రోజుల కాల వ్యవధి దాటుతున్నా 200 కౌంట్‌ను దాటి రావడం లేదు.

చెరువుల్లో రోజూ వారీ మేత చల్లడం, ఏరియేటర్ల నిర్వహణ, ఇతర మందులు వేయడం అన్నీ సజావుగా జరుగుతున్నా ఎదగని రొయ్యలను చూసిన రైతులు కంగారుపడుతున్నారు. ఏమయ్యిందా అన్న అనుమానంతో సర్టిఫైడ్ ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. దీంతో అసలు రంగు బయట పడింది. పరీక్షకు పంపిన రొయ్యల్లో ఈహెచ్‌పీ తెగులు ఉన్నట్లు వెల్లడైంది. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో చాలా మంది రైతులు బాపట్లకు చెందిన హేచరీ నుంచి సీడ్‌ను కొనుగోలు చేశారు. చెయ్యేరుకు చెందిన నాగు అనే రైతు ఈ హేచరీ నుంచి ఈ ఏడాది అక్టోబర్ 8, 9 తేదీల్లో 57.81లక్షల సీడ్‌ను కొనుగోలు చేశాడు. చెరువుల్లో వేసిన రొయ్యపిల్ల ఎటువంటి ఎదుగుదల కనిపించకపోయేసరికి అనుమానంతో నవంబర్ 6న శ్రీ కోనసీమ పీసీఆర్ ఆక్వా ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. రిజల్ట్‌లో ఈహెచ్‌పీ పాజిటీవ్ రాగా హేచరీ సీడ్ నాణ్యత లేనిదని తేలిందని రైతులు వాపోయారు. వారు సరఫరా చేసిన సీడ్‌లో నాణ్యత లేదని, ఈహెచ్‌పీ పాజిటీవ్ ఉన్న సీడ్ అని తెలిసినా కూడా సదరు హేచరీ ఉద్దేశ్యపూర్వకంగానే రైతులను మోసం చేసిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఖచ్చితంగా తెగులు సోకిన సీడ్‌ను సదరు హేచరీ అంటగట్టడం వల్లనే తామంతా తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నాణ్యత లేని సీడ్‌ను రైతులకు అంటగట్టి చేతులు దులుపుకున్నబాపట్ల హేచరీపై నవంబర్ 22న కోనసీమ జిల్లా ఫిషరీష్ జేడీకు చెయ్యేరు రైతులు ఫిర్యాదు చేశారు.

నాణ్యత కలిగిన సీడ్ అనిచెప్పి వ్యాధి ఉన్నది అంటగట్టిందని, నమ్మిన రైతులను మోసం చేయడమే కాకుండా రైతుల నష్టాలకు కారణం అయ్యిందని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. అంతే కాకుండా నష్టపోయిన రైతులకు పూర్తి పెట్టుబడి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్టేట్ ఫిషరీస్ కో ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డికి చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ ఫిర్యాదు చేసింది.. ఈహెచ్‌పీ వ్యాధి సీడ్‌తో నష్టపోయామని చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ రైతుల ఫిర్యాదుతో బుధవారం ఎన్ఎస్‌పీఏడీ, సిఫ్ట్ బృందాలు తనిఖీలు చేశాయి. చెయ్యేరు ప్రాంతంలో సుమారు 300 ఎకరాల విస్తీర్ణంలో ఈహెచ్‌పీ వ్యాధి ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. చెయ్యేరులోని 8 అనుమానిత చెరువుల్లోనుంచి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. దాదాపు అన్ని చెరువులు 40 నుంచి 60 రోజుల కల్చర్ దశలో ఉండగా 90 నుంచి 100 కౌంట్ ఉండాల్సి ఉండగా ఎదుగుదల లేక 180 నుంచి 200 కౌంట్ కనిపించింది. మొత్తం మీద నాణ్యత లేని సీడ్ వల్లనే రైతులు ఈ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆక్వాకల్చర్‌లో (ముఖ్యంగా రొయ్య సాగులో) చాలా భయం కలిగించే వైరస్ ఈహెచ్‌పీ. ఇది ఒక మైక్రోస్పోరిడియన్ పరాన్నజీవి. ఇది వైరస్ కాదు కానీ చాలా మంది రైతులు దీన్ని "ఇఊఖ వైరస్" అనే అంటారు. ఈహెచ్‌పీ వల్ల రొయ్యల హెపటోపాంక్రియాస్ ని దెబ్బతీస్తుంది. జీర్ణక్రియ తగ్గిపోతుంది, ఆహారం సరిగ్గా జీర్ణం కాదు, పెరుగుదల చాలా నెమ్మదిగా ఉంటుంది. రొయ్యలు చిన్నగానే ఉండిపోతాయి, 60–80 రోజాలకే 10–15 గ్రాములు కూడా రాకపోవచ్చు. మరణం ఎక్కువగా ఉండదు కానీ ఉత్పత్తి భారీగా పడిపోతుంది. 30 శాతం నుంచి 70 శాతం వరకు నష్టం వాటిల్లుతుంది. రొయ్యలు పెరగడం ఆగిపోవడం, పొట్ట ఖాళీగా ఉండటం, గట్ కనిపించకపోవడం, రొయ్యల సైజు ఒకేలా లేకపోవడం, మెత్తని షెల్, శరీరం లేత రంగు, వైట్ ఫీకల్స్ కొన్నిసార్లు కలిసి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈహెచ్‌పీ వ్యాధితో ఉన్న నాసీరకం సీడ్‌ను రైతులకు అంటగడుతున్న హేచరీ మోసాలపై ఏపీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆక్వా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈహెచ్‌పీ వ్యాధి ఉన్న సీడ్‌ను బాపట్లకు చెందిన హేచరీ అంటగట్టి మోసం చేసింది.

దీనిపై ఇప్పటికే పిర్యాదు చేసినా అధికారులు ఆ హేచరీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు చెబుతున్నారు. ఈ హేచరీలో సీడ్ కొనుగోలు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇటువంటి హేచరీలను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదుచేసి లైసెన్స్‌లు రద్దు చేయాలి.

# విశాఖపట్నంలో వీఎంఆర్‌డీఏ ఇంటిగ్రేటెడ్ కార్డులు

విశాఖపట్టణం, డిసెంబర్ 6, విశాఖపట్నంలో పర్యాటకుల కోసం వీఎంఆర్‌డీఏ ఒక కొత్త ప్లాన్ తీసుకొస్తోంది. 'ఇంటిగ్రేటెడ్ కార్డు' పేరుతో రాబోతున్న ఈ కార్డుతో తొమ్మిదికి పైగా పర్యాటక ప్రదేశాలను సులభంగా, తక్కువ ఖర్చుతో సందర్శించవచ్చు. రోజువారీ సందర్శకులను, స్థానికులను దృష్టిలో ఉంచుకొని ఈ కార్డును రూపొందిస్తున్నారు.

త్వరలోనే అందుబాటులోకి రానున్న ఈ విధానం విశాఖ పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని భావిస్తున్నారు. విశాఖపట్నంలో పర్యాటకులను ఆకట్టుకోవడానికి, ఆదాయాన్ని పెంచడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. వీఎంఆర్‌డీఏ ఇంటిగ్రేటెడ్ కార్డు పేరుతో పర్యాటకుల కోసం కొత్త ప్లాన్ తీసుకురాబోతోంది. ఈ కార్డుతో నగరంలోని మ్యూజియంలు, పార్కులు వంటి తొమ్మిదికి పైగా పర్యాటక ప్రదేశాలను సందర్శించవచ్చు. ఒక రోజు నుంచి ఏడాది వరకు కాలపరిమితితో ఈ కార్డులను అందించాలని భావిస్తున్నారు. రోజూ నడకకు వెళ్లేవారు, తరచుగా పార్కులకు వచ్చేవారిని దృష్టిలో ఉంచుకొని వీటిని సిద్ధం చేస్తున్నారు.

త్వరలోనే ఈ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. సభ్యత్వం ఆధారంగా ఉచిత ప్రవేశం కల్పించడంతో పాటు, క్యూఆర్ కోడ్, పాస్ విధానంలో దీన్ని అమలు చేస్తారు. ఈ కార్డు ద్వారా విశాఖ పర్యాటకం గురించి కూడా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఈ ఇంటిగ్రేటెడ్ కార్డుతో విశాఖపట్నంలో పర్యాటక అనుభవాన్ని మరింత మెరుగుపరచాలని వీఎంఆర్‌డీఏ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్డును కొనుగోలు చేసినవారు, నగరంలోని వివిధ ఆకర్షణలను సులభంగా, తక్కువ ఖర్చుతో సందర్శించవచ్చు.

ముఖ్యంగా, స్థానికంగా నివసించేవారు, రోజూ పార్కులకు వెళ్లేవారు ఈ సభ్యత్వ కార్డుల ద్వారా ప్రయోజనం పొందుతారు. ఈ కార్డుల అమలులో భాగంగా, క్యూఆర్ కోడ్ టెక్నాలజీని ఉపయోగిస్తారు. దీనివల్ల ప్రవేశ ప్రక్రియ వేగవంతం అవుతుంది. అలాగే, ఈ కార్డులపైనే విశాఖపట్నం పర్యాటక విశేషాలను ప్రచారం చేయడం ద్వారా, మరిన్ని సందర్శనలను ప్రోత్సహించాలని యోచిస్తున్నారు. ఈ కొత్త విధానం ద్వారా వీఎంఆర్‌డీఏ ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పటివరకు విశాఖపట్నంలో పర్యాటకులు ప్రతి పర్యాటక ప్రదేశానికి విడివిడిగా టికెట్లు కొనుగోలు చేయాల్సి వచ్చేది. దీనివల్ల సమయం వృధా అవ్వడమే కాకుండా, ఖర్చు కూడా పెరిగిపోయేది. అయితే, ఇకపై ఈ సమస్య ఉండదు. వీఎంఆర్‌డీఏ ఈ ఇంటిగ్రేటెడ్ కార్డును ప్రవేశపెట్టబోతోంది. ఈ కార్డుతో పర్యాటకులు అన్ని పర్యాటక ప్రదేశాలను సులభంగా, తక్కువ ఖర్చుతో సందర్శించవచ్చు. సాధారణంగా, ఒక పెద్దవారు అన్ని పర్యాటక ప్రదేశాలను సందర్శించాలంటే టికెట్ల కోసం రూ.485 ఖర్చు చేయాల్సి వస్తుంది. అదే పిల్లలకైతే రూ.250 అవుతుంది. కానీ, ఈ కొత్త ఇంటిగ్రేటెడ్ కార్డును తీసుకుంటే, పెద్దలు కేవలం రూ.250 నుండి రూ.300 మధ్యలోనే అన్ని ప్రదేశాలను చూడగలుగుతారు. ఈ కొత్త విధానం అమలులోకి రావడానికి మరో రెండు నెలల సమయం పట్టనుంది. దీనికోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా, ప్రతి పర్యాటక ప్రదేశంలో టికెట్ల కోసం నిరీక్షించాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా, ఈ కార్డుతో పర్యాటకులు తమకు నచ్చిన కొన్ని ప్రదేశాలను కూడా ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఈ ఇంటిగ్రేటెడ్ కార్డులో క్యూఆర్ కోడ్ సౌకర్యం కూడా ఉంటుంది. దీని సహాయంతో, ఎవరు ఎన్నిసార్లు ఏ ప్రదేశాన్ని సందర్శించారనే వివరాలను కూడా సులభంగా తెలుసుకోవచ్చు. ఇది పర్యాటకుల సంఖ్యను అంచనా వేయడానికి, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి చాలా బాగా ఉపయోగపడుతుంది అంటున్నారు. ఈ కొత్త విధానం విశాఖపట్నం పర్యాటక రంగానికి మరింత ఊపునిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# డీకేకు నోటీసులు



బెంగళూరు, డిసెంబర్ 6, నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు జారీ చేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 19లోపు వివరాలు సమర్పించాలని ఈవోడబ్ల్యూ అధికారులు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇటీవలే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులు కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో నగదు అక్రమ చలామణి జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు ఢిల్లీ పోలీసుల ఆధ్వర్యంలోని ఎకనామిక్ ఆఫెన్సెస్ వింగ్ కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో పాటు ఆయన సోదరుడు, ఎంపీ డీకే సురేష్‌లకు నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసుల్లో యంగ్ ఇండియన్ సంస్థకు ఇచ్చిన రూ.2.5 కోట్ల విరాళాల వివరాలు, మూలం, ఆర్థిక లావాదేవీల డాక్యుమెంట్లు డిసెంబర్ 19లోపు సమర్పించాలని ఆదేశించింది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాంగ్రెస్ అగ్ర నేతలు తమ పదవుల్ని దుర్వినియోగం చేశారనేది ఆ ఫిర్యాదు. ఈడీ ఇచ్చిన సమాచారంతో ఎఫ్ఐఆర్‌లో వారిపై నేరపూరిత కుట్ర సంబంధిత అభియోగాలు మోపారు. ఆ జాబితాలో మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దుబె, శాం పిట్రోడా కూడా ఉన్నారు. వీరందరూ కేవలం రూ.50 లక్షలు చెల్లించి.. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2వేల కోట్ల విలువైన ఆస్తులపై అధికారాన్ని పొందారని ఆరోపించింది. శివకుమార్‌కు పంపిన నోటీసుల్లో సంబంధిత డాక్యుమెంట్లు పంపినా, తమ ముందు వ్యక్తిగతంగా హాజరైనా..సరిపోతుందని అధికారులు పేర్కొన్నారు. ఆ నోటీసులలో ప్రధానంగా యంగ్ ఇండియన్‌కు ఇచ్చిన డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఆ డబ్బు ఎందుకు ఇచ్చారు.. ఏ ఉద్దేశ్యంతో ఇచ్చారో చెప్పాలన్నారు. అందుకు డొనేషన్ సర్టిఫికెట్లు జారీ అయ్యాయా, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, నేతలతో ఈ లావాదేవీపై ఏదైనా చర్చ జరిగిందా? ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో చెప్పాలంటూ ఎకనామిక్ ఆఫెన్సెస్ వింగ్ పోలీసులు డీకే శివకుమార్‌కు ఇచ్చిన నోటీసుల్లో ప్రశ్నల వర్షం కురిపించారు. కాగా, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు యంగ్ ఇండియన్ సంస్థలో 38 శాతం చొప్పున షేర్లు కలిగి ఉన్నారని ఈడీ ఆరోపించింది. ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రూ.90.21 కోట్ల రుణాన్ని రూ.9.02 కోట్ల ఈక్విటీ షేర్లుగా మార్చి.. ఆ షేర్లను రూ.50 లక్షలకు యంగ్ ఇండియన్‌కు బదిలీ చేశారని పేర్కొంది. తద్వారా రూ.2 వేల కోట్ల నుండి రూ.5 వేల కోట్ల విలువైన ఏజేఎల్ ఆస్తులపై నియంత్రణ సాధించారని ఈడీ ఆరోపించింది. దీంతో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్లు 3, 4, మరియు 70 కింద వారిపై ఛార్జిషీటు దాఖలు చేశారు. ఏప్రిల్ 11, 2025న ఈడీ ఢిల్లీ, ముంబై, లక్నోలలో రూ.661 కోట్ల విలువైన ఏజేఎల్ ఆస్తులను సైతం ఆటాచ్ చేసిన విషయం తెలిసిందే.

# పుతిన్ కు మోడీ గిఫ్ట్ ఏంటో తెలుసా



న్యూఢిల్లీ డిసెంబర్ 6, (న్యూస్ పల్స్) రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అందించిన బహుమతులు కేవలం కానుకలు మాత్రమే కాదు.. అవి భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, కళాత్మక వారసత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ముఖ్యంగా రష్యన్ భాషలోని భగవద్గీతతో పాటు అస్సాం తేయాకు, కాశ్మీర్ కుంకుమ పువ్వు, వెండి గుర్రం, అలంకరించబడిన టీ సెట్, పాలరాతి చదరంగం సెట్‌ను కూడా మోదీ బహూకరించారు. రష్యన్ భాషలోకి అనువాదం చేసిన శ్రీమద్ భగవద్గీతశ్రీమద్ భగవద్గీత కాపీనిపుతిన్‌కు అందించారు మోదీ. మహాభారత యుద్ధ సమయంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు అందించిన ధర్మం, శాశ్వత మోక్షం గురించిన మార్గదర్శకాన్ని ఈ గ్రంథం అందిస్తుంది. దీని కాలాతీత జ్ఞానం నైతిక జీవనాన్ని, మనస్సు నియంత్రణను మరియు అంతర్గత శాంతిని ప్రేరేపిస్తుంది. అలాగే సారవంతమైన బ్రహ్మపుత్ర మైదానాలలో పెరిగే అస్సాం బ్లాక్ టీ (నల్ల తేయాకు) బలమైన మాల్టీ రుచికి, ప్రకాశవంతమైన ద్రవానికి ప్రసిద్ధి చెందింది. 2007లో జీఐ ట్యాగ్ పొందిన ఈ తేయాకు.. భూమి, వాతావరణం, హస్తకళల గొప్ప వారసత్వాన్ని సూచిస్తుంది. మహారాష్ట్రలోని స్వర్ణకారులు తయారు చేసిన ఓ వెండి గుర్రాన్ని కూడా మోదీ పుతిన్‌కు అందజేశారు. అయితే ఈ వెండి గుర్రం భారతదేశ లోహపు హస్తకళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఇది భారతీయ, రష్యన్ సంస్కృతులలో గౌరవం, ధైర్యాన్ని సూచిస్తుంది. ముందుకు సాగుతున్న దీని భంగిమ భారతదేశం–రష్యా భాగస్వామ్యం యొక్క శాశ్వతమైన, నిరంతర పురోగతికి ప్రతీకగా నిలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే పశ్చిమ బెంగాల్‌లోని గొప్ప కళాత్మకతను ప్రతిబింబిస్తూ, క్లిష్టమైన చెక్కడాలతో రూపొందించబడిన ఈ ముర్షిదాబాద్ వెండి టీ సెట్, ఇరు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ స్నేహాన్ని, టీ సంస్కృతి ప్రాముఖ్యతను పంచుకుంటుంది. ఆగ్రాకు చెందిన రాయితో అది కూడా చేతులతోనే తయారు చేసిన పాలరాతి చదరంగం సెట్‌ను మోదీ పుతిన్‌కు అందజేశారు. ఇవి మాత్రమే కాకుండా కాశ్మీర్ ఎత్తైన ప్రాంతాలలో సాగు చేసే కాశ్మీరీ కుంకుమ పువ్వును బహుమతిగా ఇచ్చారు. ఇది రంగు, సువాసన, రుచికి ప్రసిద్ధి చెందింది కాగా.. దీనికి సాంస్కృతిక, వంటల ప్రాముఖ్యత కూడా ఉంది. ఈ బహుమతుల ద్వారా మోదీ పుతిన్‌కు భారతదేశపు గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తూ.. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేశారు.

# హాంక్ మోర్... వెయిట్ మోర్...

హైదరాబాద్, డిసెంబర్ 6,హైదరాబాద్‌లో ట్రాఫిక్ కూడళ్ల వద్ద హారన్ మోగింపుతో శబ్ద కాలుష్యం పెరుగుతోంది. ముంబై, బెంగళూరులో విజయవంతమైన 'హాంక్ మోర్.. వెయిట్ మోర్' విధానాన్ని హైదరాబాద్‌లోనూ అమలు చేస్తే శబ్ద కాలుష్యం గణనీయంగా తగ్గుతుందని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. ఈ టెక్నాలజీ ఆధారిత పరిష్కారం ప్రజలలో మార్పు తెస్తుందని భావిస్తున్నారు. ముఖ్యంగా.. నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలైన గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ప్యారడైజ్ సెంటర్లలో శబ్ద తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. కొన్ని సందర్భాల్లో ఈ ప్రాంతాల్లో శబ్ద తీవ్రత ఏకంగా 110 డెసిబుల్స్‌ను కూడా దాటినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇది దీర్ఘకాలంలో వినికిడి లోపం, ఒత్తిడి, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఈ నేపథ్యంలో, హారన్ మోగించడాన్ని నియంత్రించడం అత్యవసరం. శబ్ద కాలుష్యం అధికంగా ఉన్న నగరాల్లో ముంబయి ఒకటి. దీనిని నియంత్రించేందుకు, ముంబయి ట్రాఫిక్ విభాగం 2020లో వినూత్నమైన 'హాంక్ మోర్.. వెయిట్ మోర్' అనే విధానాన్ని అమలు చేసింది. ఈ పద్ధతి చాలా ఆసక్తికరంగా, ప్రభావవంతంగా ఉంది. ఈ విధానంలో ట్రాఫిక్ కూడళ్ల వద్ద ప్రత్యేక సౌండ్ సెన్సర్‌లను అమరుస్తారు. ఎరుపు సిగ్నల్ పడినప్పుడు, ఎవరైనా వాహనదారులు అనవసరంగా అధికంగా హారన్ మోగిస్తే, ఈ సెన్సర్‌లు ఆ శబ్దాన్ని గుర్తిస్తాయి. శబ్ద తీవ్రత నిర్ణీత పరిమితిని మించితే ఆటోమేటిక్‌గా రెడ్ సిగ్నల్ సమయం దానంతట అదే ఎక్కువ సెకన్లకు పెరుగుతుంది. శబ్ద తీవ్రత నియంత్రణలోకి వచ్చి తగ్గుముఖం పడితేనే గ్రీన్ సిగ్నల్ పడుతుంది. ఈ వినూత్న నిర్ణయం కారణంగా.. ముంబైలోని ఆయా కూడళ్లలో హారన్ మోగించడం ఏకంగా 60 శాతం మేర తగ్గింది. ఈ పద్ధతిని అమలు చేసిన తొలి నగరంగా ముంబై గుర్తింపు పొందింది. ముంబై తరహాలో బెంగళూరు కూడా ఈ ఏడాది జూన్‌లో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేసి, సానుకూల ఫలితాలను పొందింది. దురదృష్టవశాత్తు.. దేశంలోనే అత్యధిక శబ్ద కాలుష్యం ఉన్న టాప్–5 నగరాల్లో హైదరాబాద్ ఒకటిగా ఉంది. ముంబై, బెంగళూరు నగరాల విజయాలను దృష్టిలో ఉంచుకుని.. హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్లలో కూడా ఈ 'హాంక్ మోర్.. వెయిట్ మోర్' విధానాన్ని తీసుకువస్తే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. ఈ టెక్నాలజీ ఆధారిత పరిష్కారం ప్రజలలో మార్పు తీసుకొచ్చి, శబ్ద కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంలో దోహదపడుతుందని చెబుతున్నారు.

# కుళ్లుకుంటున్న ట్రంప్



న్యూజెర్సీ, డిసెంబర్ 6, (న్యూస్ పల్స్) మనం బాగుపడితే చాలు ఎవడు ఏమైతే మనకేంది అనుకునేవారు ప్రపంచంలో చాలా మంది ఉన్నారు. అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ కోవకు చెందినవాడే. అందకే ఆయన ఎన్నికల్లో కూడా అమెరికా ఫస్ట్ నినాదంతో గెలిచారు. అమెరికా కోసం ప్రపంచ దేశాల దిగుమతులపై టారిఫ్‌లు విధించారు. ఇక ప్రపంచంలో ఏ దేశం ఎదిగినా అమెరికాకు కడపు మంట ఆగదు. అందుకే ట్రంప్ ఇటీవల మన ఎకానమీని డెడ్ ఎకానమీ అని ఏడుపు మొదలు పెట్టాడు. ఆయన ఏడుపు పుణ్యమో ఏమో మన రూపాయి పతనం అవుతోంది. ఇక ఇదే సమయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు వచ్చారు. 'భారత?రష్యా సంబంధాలు ప్రత్యేకమైనవి, ఎవరికీ వ్యతిరేకం కాదు' అని ప్రకటించారు. పుతిన్ 'అమెరికా రష్యా చమురు కొనకుండా ఆపమని చెప్తుంటే, వారు మా అణు ఇంధనం కొంటున్నారు కదా?' అని ప్రశ్నించారు. భారత్ రష్యాతో సంబంధాలు కొనసాగిస్తూ దౌత్య స్వతంత్రత్వాన్ని కాపాడుతోందని స్పష్టం చేశారు. పాశ్చాత్య ఆంక్షలు ఇరుదేశాల బంధాన్ని బలహీనపరచలేవని ధైర్యంగా ప్రకటించారు.

మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగకుండా రష్యాతో వాణిజ్య, రక్షణ ఒప్పందాలు కొనసాగిస్తోంది. చైనా, పాకిస్తాన్‌కు కూడా ఈ ప్రకటన హెచ్చరికగా మారింది. భారత్ స్వయం శక్తిగా అవతరించి, ప్రపంచ దేశాలు సంబంధాల కోసం ముందుకు రావాలని పుతిన్ సందేశం. పుతిన్ పర్యటన సందర్భంగా జరిగే ఒప్పందాలు అమెరికా, యూరోప్ దేశాల స్పందనలకు దారితీస్తాయి. భారత్ దౌత్య విధానం ద్వంద్వ స్థితిని అధిగమించి స్వతంత్రంగా ముందుకు సాగుతోంది. ట్రంప్ తన సొంత ఎజెండాతో భారత్‌ను అణచివేయాలని చూస్తున్నారు. కానీ మోదీ మౌనంగా అన్నింటికీ సమాధానం ఇస్తున్నారు. ఇక భారత గడ్డపై పుతిన్ చేసిన వ్యాఖ్యలు ఇటు ట్రంప్‌తోపాటు, పాకిస్తాన్, చైనాకు కూడా ఒక హెచ్చరిక. ఇపుడు భారత్ స్వయం శక్తిగా అవతరించింది. ఏ దేశమైనా భారత్ తో సంబంధాల కోసం ముందుకు రావల్సిందే.

# గ్లోబల్ సమ్మిట్ పైనే ఆశలన్నీ

హైదరాబాద్, డిసెంబర్ 6, లంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025 కోసం రేవంత్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. భారీ సంఖ్యలో విదేశీ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యాపార దిగ్గజాలు వస్తున్న సమ్మిట్‌కు ఎలాంటి అవంతరాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ భవితవ్యాన్ని, రాష్ట్ర ఆర్థిక ప్రగతిని ప్రపంచ పటంలో సగర్వంగా నిలిపేందుకు ఉద్దేశించిన ఈ సమావేశానికి కేవలం రెండు రోజుల టైం మాత్రమే ఉంది. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటో దాదాపు వంద ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో ఈ గ్లోబల్ సమ్మిట్‌కు ముస్తాబు చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా భావించిన ప్రోగ్రామ్‌లో 20247 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ప్రత్యేక విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో కూర్చొని తుది మెరుగులు దిద్దుతున్నారు. గ్లోబల్ సమ్మిట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ సంఖ్యలో వివీఐపీలు రానున్నారు. అందుకు తగ్గట్టుగానే అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ ఆశలతో ఏర్పాటు చేస్తున్న సమ్మిట్‌కు 40కుపైగా దేశాల నుంచి దాదాపు 15వందల మంది విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారు. వీరిలో చాలా మంది ఐటీ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన వాళ్లు, గూగుల్, అమెజాన్, ఇలా ప్రపంచంలోనే టాప్ కంపెనీల నుంచి వస్తున్నారు. ఫార్మా బ్యాంకింగ్, ఎడ్యుకేషన్, రంగాలకు చెందిన వాళ్లు కూడా సమావేశానికి హాజరవుతున్నారు. అందుకే ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వానికే కాకుండా మిగతా రాష్ట్రాలు కూడా ఆసక్తిగా చూస్తున్నాయి. ఇందులో పలువురు ముఖ్యమంత్రులు కూడా పాల్గొంటారని చెబుతున్నారు. డిసెంబర్ 8 అంటే సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ప్రారంభమవుతుంది. ఇందులో బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు. బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్‌షా, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ కె. బెరి, 2025 మిస్‌వ వరల్డ్ సుచతా చువాంగ్ శ్రీ, ట్రంప్ మీడియా టెక్నాలజీ గ్రూప్ సీఈవో ఎరిక్ స్వైడర్ మొదటి రోజు వేదికపై కనిపించనున్నారు. వర్చువల్‌గా మైక్రోసాఫ్ట్ ఛైర్మ్ అండ్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, వరల్డ్‌బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బగ్గా లాంటి దిగ్గజాలు సమావేశంలో ప్రసంగిస్తారు. సినీ, క్రీడా ప్రముఖులు కూడా ఈ సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, నటులు రితేష్ దేశ్‌ముఖ్, రిషబ్ శెట్టి కూడా వస్తున్నారు. 26 ప్యానల్ డిస్కషన్స్ జరుగుతాయి. ఇందులో కాలుష్యరహిత ఇంధనం, గ్రీన్ మొబిలిటీ, గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా తెలంగాణ, ఏరోస్పేస్, డిఫెన్స్, గిగ్ ఎకానమీ, మూసీ నది పునరుద్ధరణ, ఒలింపిక్స్, సాంస్కృతిక, పర్యాటకం లాంటి అంశాలు చాలానే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనాల్సి ఉన్నందున ప్రధానమంత్రి ఈ సదస్సుకు రావడం లేదని తెలుస్తోంది. వందేమాతరంపై డిస్కషన్ ఉన్నందున ఎంపీలు కూడా వచ్చేది అనుమానంగానే ఉంది. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ సంఖ్యలో ప్రతినిధులు వస్తున్నందున కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేశారు. దీన్ని సీనియర్ ఐఏఎస్ అధికారులు సబ్యసాచిఘోష్, జయేష్ రంజన, కృష్ణ భాస్కర్ సహా ఐఎస్‌బీ నిపుణులు పర్యవేక్షిస్తున్నారు. ఎప్పుడు ఏ కార్యక్రమం జరగాలని, ఎలాంటి అంశాలు ప్రస్తావించాలి, ప్రభుత్వ ప్రయార్టీలు ఏంటనే విషయాన్ని చర్చించి పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ వార్ రూమ్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లీడ్ చేస్తున్నారు. ఆదివారం నాటికి పనులు పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. అప్పటికి ఏమైనా లోపాలు తలెత్తితే సరి చేసేందుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సదస్సు జరుగుతున్న ఫ్యూచర్ సిటీలో భవిష్యత్ ఎలా ఉంటుందో స్పష్టంగా చెబుతోంది ప్రభుత్వం. వంద శాతం అండర్ గ్రౌండ్ ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసింది. నిరంతరాయంగా ఎంత ఇంటర్నెట్ కావాలన్నా అందించబోతోంది. ఒకేసారి పదివేల మంది వైఫై వినియోగించుకునేలా సదుపాయం కల్పించింది. ఇంటర్నెట్ కమ్యూనికేషన్ కోసం ప్రత్యేకంగా ఎక్కడికక్కడ క్యూఆర్ కోడ్ ఆధారిత లాగిన్స్ సౌకర్యాన్ని సిద్ధం చేసింది. గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఎక్కడ కూర్చున్నా సరే కార్యక్రమాలు తెలుసుకునేందుకు వీలుగా భారీ స్థాయిలో ఎల్‌ఈడీ స్క్రీన్‌లు సిద్ధం చేశారు. మరికొన్ని స్క్రీన్‌లపై తెలంగాణ రైజింగ్‌కు సంబంధించిన సమాచారం కంటిన్యూగా ప్రసారం అవుతుంది. విద్యుత్ కూడా అంతరాయం లేకుండా అందించేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. సమావేశ పరిసర ప్రాంతాల్లో భూగర్భ కేబుళ్ల ద్వారా నిరంతరాయంగా విద్యుత్ అందిస్తారు. 315 కేవీ సామర్థ్యం ఉన్న మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ సిద్ధంగా ఉంది. ప్రాంగణంలో ఉన్న 8 వేదికల్లో 3,000 టన్నుల సామర్థ్యంతో కూడిన ఏసీ మెషిన్స్ ఫిట్ చే?రు. మొత్తంగా సుమారు 5 వేల మంది సమ్మిట్‌కు హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. మూడంచెల భద్రత కల్పిస్తున్నారు. వెయ్యికిపైగా సీసీ కెమెరాలు అమర్చి సెంట్రల్ పోలీస్ కంట్రోల్‌రూంకు అటాచ్ చేశారు. లాఅండ్ ఆర్డర్ కోసం 1,500 మంది పోలీసులు, వెయ్యి మంది ట్రాఫిక్ నియంత్రణకే ఉంటారు.

# నేడు సాయుధ దళాల పతాక దినోత్సవం

నీటిని గడ్డకట్టించే తీవ్ర చలిలో, కుండపోత వర్షాలైనా, భగ్గుమనే ఎండలతో పాటు ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా ఏమాత్రం ఆత్మస్థైర్యం చెక్కుచెదరక కఠోర దేశభక్తితో దేశ సరిహద్దుల్లో దేశ ప్రజల ప్రాణ, మాన, ఆస్తి పరిరక్షణకు నిరంతరం పహారాకాసే హమారా సైనికులకు బుధవారం సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా జోహార్లు. దేశ స్వాతంత్ర్యం అనంతరం 1949 సంవత్సరంలో రక్షణమంత్రి కమిటీలో ప్రతి ఏటా డిసెంబరు 7వ తేదీ సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారు. మూడు విభాగాల్లోని భారత సైనిక భద్రతా దళాల్లో భారత సైనికదళం, భారత నౌకాదళం, భారత వైమానికదళం ఉన్నాయి. 14 లక్షలకు పైబడిన సైన్యంతో భారత రక్షణ దళాలు ప్రపంచంలోని అన్ని దేశాలలో 3వ అతి పెద్ద సైన్యం కలిగిన దేశంగా ఉంది. భారత రక్షణ దళాలలన్నింటికి సర్వసైన్యాధక్షుడుగా భారత రాష్ట్రపతి వ్యవహరిస్తారు. ప్రధానమైన ఈ మూడు రక్షణ దళాలతోపాటు తీర రక్షక దళం, పారామిలటరీ దళాలు కూడా వీటిలో అంతర్భాగాలే. భారత సాయుధ దళాలు అనేక సైనిక చర్యల్లో 1947, 1965, 1971 సంవత్సరాల్లో పాల్గొన్నాయి. అందులో 1963లో చైనా యుద్ధం, పోర్చుగీసు యుద్ధం, 1987లో చైనా ఘర్షణ, కార్గిల్ యుద్ధం, సీయాచిన్ ఘర్షణలో పాల్గొన్నాయి. 2014లో ప్రపంచంలో అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశాలలో భారతదేశం అగ్రస్థానంలో నిలిచింది.

# తీన్ మార్ మల్లన్న హౌజ్ అరెస్టు



మేడ్చల్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధి పీర్జాదిగూడ చెన్నారెడ్డి ఎన్ క్లేవ్ లోని హరిహర శ్రీ సాయి సౌఖ్య అపార్ట్మెంట్ లో తీన్మార్ మల్లన్న నివాసానికి చేరుకున్న పోలీసులు ఆయనను హౌజ్ అరెస్టు చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం తీన్మార్ మల్లన్న ఆఫీస్ ముందు ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి అంత్యక్రియలు శనివారం జరుగనుండడంతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా తీన్మార్ మల్లన్న ను గృహ నిర్భంధం చేసినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తీన్మార్ మల్లన్న ఫ్లాట్ తో పాటు పరిసరాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు ...

## బస్ స్టాండ్ లో సెల్ ఫోన్ దొంగల హల్ చల్

ఖమ్మం సిటీ(పాత) బస్టాండ్ లో సెల్ ఫోన్ దొంగలు రెచ్చిపోయారు.పది నిమిషాల వ్యవధిలో సుమారు పది మొబైల్ ఫోన్స్ చోరీకీ పాల్పడినట్టు సమాచారం. దొంగలు విజయవాడ కవర్ బ్యాచ్ గా అనుమానిస్తున్నారు.చేతికి కవర్స్ తొడుక్కొని మొబైల్స్ చోరీలకు పాల్పడ్డారు.సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ప్రయాణికులు బస్సులు ఎక్కుతున్న సమయంలో కేటుగాళ్లు చాకచక్యంగా చోరీకి పాల్పడ్డారు.ప్రయాణికుల నుంచి మొబైల్ ఫోన్స్ కొట్టేస్తున్న దృశ్యాలు బస్టాండ్లోని సిసి కెమెరాల్లో నమోదయ్యాయి. ఆర్టీసీ సిబ్బంది ప్రతిరోజూ దొంగలు పట్ల జాగ్రత్తగా ఉండాలని అనౌన్స్మెంట్ చేస్తున్న ప్రయాణికులు జాగ్రత్త పడటం లేదు. బస్టాండ్ పరిసరాలలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్న పట్టించుకోవడం లేదు. బస్సులు ఎక్కే సమయంలో ఏమరపాటు వల్ల తమ విలువైన వస్తువులను కోల్పోతున్నారు. బస్టాండ్లో పోలీస్ ఔట్ పోస్టులో ఎక్కువ సిబ్బందిని కేటాయించి... దొంగతనాలను కట్టడి చేయాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో మాజీ మంత్రి జగదీశ్వరరెడ్డి తండ్రి

నల్గొండ, డిసెంబర్ 6 తెలంగాణలో ఎక్కడ చూసినా గ్రామ సర్పంచ్ ఎన్నికల హడావిడి కనిపిస్తోంది.. సూర్యాపేట జిల్లా నాగారం గ్రామ పంచాయతీ జనరల్ రిజర్వ్ అయింది. ఈ గ్రామానికి చెందిన 95 ఏళ్ల గుంటకండ్ల రామ చంద్రారెడ్డి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. ఆయన ఎవరో కాదు.. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తండ్రి రామ చంద్రారెడ్డి. రాష్ట్రంలో అత్యధిక వయస్సు కలిగిన సర్పంచ్ పదవి అభ్యర్థిగా రికార్డులకు ఎక్కారు. యువత రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్న సమయంలో.. తనకు వయసుతో సంబంధం లేదని, యువకుల కంటే ఎక్కువ ఉత్సాహంగా నేను పనిచేస్తానని 95 ఏళ్ల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.. వయస్సు అనేది జస్ట్ నెంబర్ మాత్రమేనని అంటున్నారు. ఆది నుంచి సామాజిక సేవ చేసే నేపథ్యం కలిగిన కుటుంబమని పేర్కొన్నారు. ఈ వయసులో కూడా చాలా చక్కగా, తన పని తాను చేసుకుంటూ ఉత్సాహంగా ఉన్నారు.. ప్రజా సేవ చేయాలనే తపన ఉందని.. అందుకే.. గ్రామాభివృద్ధి కోసం.. ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు.గ్రామంలో తొలి ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రి భవనాలను రామచంద్రారెడ్డి కుటుంబీకులే నిర్మించారు. గ్రామస్తులతో రామచంద్రారెడ్డి. రైతుగా, టీచరుగా.. వైద్యుడిగా గ్రామస్తులతో మమేకమయ్యారు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టారు.. గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం ఉన్నప్పటికీ? ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలబెట్టేందుకు ఎన్నికలకు వెళ్తున్నానని రామచంద్రారెడ్డి చెబుతున్నారు.. సతీమణి సుశీల ఫౌండేషన్ తరఫున గ్రామంలో అనేక కార్యక్రమాలను చేపట్టారని.. గ్రామాభివృద్ధిలో రామచంద్రారెడ్డి కీలక పాత్ర ఉందని, ఇక ఎన్నిక లాంఛనమేనని గ్రామస్తులు చెబుతున్నారు.తనకే లాంటి కుటుంబ బాధ్యతలు లేవని, సెంచరీ వయసుకు సమీపంలో ఉన్న తాను.. తన శేష జీవితాన్ని పూర్తిగా ప్రజాసేవకే అంకితం చేస్తానని ఈ 95 ఏళ్ల నవ యువకుడు.. రామచంద్రారెడ్డి చెప్పుకొచ్చారు.

# ఫ్యూచర్ సిటీకి గ్లోబల్ టచ్

హైదరాబాద్, డిసెంబర్ 6, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్‌సిటీ'కి అంతర్జాతీయ గుర్తింపు లభించనుంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047'కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. రంగారెడ్డి జిల్లాలో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భారత్ ఫ్యూచర్‌సిటీ'కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047'కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, భారీ అంచనాలతో రంగారెడ్డి జిల్లాలోని మీర్‌ఖాన్‌పేట- ముచ్చర్ల పరిధిలో దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్‌సిటీని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. మరిన్ని దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో సాహసోపేతంగా ఈ గ్లోబల్ సమిట్‌ను ఈ భావినగరిలోనే ఏర్పాటు చేసింది. ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి అత్యున్నత స్థాయి ప్రతినిధులు ఇక్కడికి రానున్నారు.హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల తరువాత, ఐటీ రంగం రాకతో సైబరాబాద్ మూడో నగరంగా ఎలా ఏర్పడిందో.. ఇప్పుడు అదే స్థాయిలో నాలుగో నగరంగా ఈ ఫ్యూచర్‌సిటీని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రాంతంలో నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు వీలుగా ప్రత్యేకంగా ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ భావినగరంలో అత్యాధునిక మౌలిక వసతులు కల్పించనున్నారు. ఇప్పటికే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాలు నిర్మాణంలో ఉండగా.. త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ విశ్వవిద్యాలయం, వాటికి అనుబంధంగా పరిశోధన, ఇంక్యుబేషన్ కేంద్రాలు రాబోతున్నాయి. వీటితో పాటు పారిశ్రామిక పార్కులు, ఐటీ, ఫార్మా సంస్థలు, గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల కార్యకలాపాలు, అలాగే వారాంతపు ఆటవిడుపు కోసం గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.ఫ్యూచర్‌సిటీ స్థానం, కనెక్టివిటీ గురించి చూస్తే ఇది 56 గ్రామాలు, 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మితమవుతుంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెంట రావిర్యాల మీదుగా ఈ నగరానికి సుమారు 40 కి.మీ. దూరం ఉంటుంది. ఇక్కడికి మెరుగైన రవాణా సౌకర్యం కోసం కొత్తగా 41 కి.మీ. మేర గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మిస్తున్నారు. అదేవిధంగా శ్రీశైలం జాతీయ రహదారి మార్గంలో తుక్కుగూడ నుంచి కేవలం 20 కి.మీ. దూరంలోనే ఈ ఫ్యూచర్‌సిటీ ఉంది. గ్లోబల్ సమిట్ వేదికను మీర్‌ఖాన్‌పేటలోని అమెజాన్ డేటా కేంద్రం కంటే ముందే ఏర్పాటు చేశారు. ఈ వేదిక శంషాబాద్ విమానాశ్రయం నుంచి కేవలం 33 కి.మీ. దూరంలో ఉండగా.. ప్రయాణ సమయం సుమారు 45 నిమిషాలు. అయితే, హైదరాబాద్ నగరం నుంచి (పీవీ ఎక్స్‌ప్రెస్ వే మీదుగా) వెళ్లడానికి గంటకు పైగా, ఎంజీబీఎస్ నుంచి బస్సులో సుమారు గంటన్నర సమయం పడుతుంది.

# యదేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా

హైదరాబాద్, డిసెంబర్ 6, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర సరిహ ద్దుల్లో ఉన్న 15 చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో అక్రమంగా ధాన్యం రవాణా దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. అధికారుల నిర్లక్ష్యం రాష్ట్ర రైతన్న పాలిట శాపంగా మారుతోంది. ఇతర రాష్ట్రా ల నుంచి ధాన్యం తరలి రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటంతో యథేచ్ఛగా అక్రమ ధాన్యం దందా కొనసాగుతోంది.ఒకటి, రెండుసార్లు అక్రమంగా వస్తున్న వరిధాన్యం లారీలను పట్టుకున్నప్పటికీ.. ముడుపుల బాగోతంతో చాలావరకు చూసీ చూడనట్లుగానే వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ధాన్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు సివిల్ సప్లయ్ శాఖ రాష్ట్రంలోని 17 జిల్లాలలో 56 ఇంటర్నల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామని, వాటిలో సీసీ కెమెరాలతో పాటు ఆకస్మిక తనీఖీలుంటాయని చెప్పినా.. ఆచరణ లేదనే విమర్శలు ఉన్నాయి. వానాకాలం సీజన్‌లో 65.96 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 159.15 లక్ష ల టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.ఈ ధాన్యంలో 75 లక్షల టన్నులను ప్రభుత్వం సివిల్ సప్లయ్ శాఖ ద్వారా సేకరించనున్నట్లు ప్రకటించింది. అందులోనూ 53 లక్షల టన్నులకు ఎఫ్‌సీఐ ద్వారా మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ.2,389, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,369 చొప్పున మద్దతు ధరకు కొనుగోలుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా మరో రూ.500 బోనస్ రూపంలో అందిస్తుంది.రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టం వల్ల దిగుబడి తగ్గింది. రాష్ట్రంలోని రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు తగ్గిపోయాయి. దీంతో తెలంగాణకు చెందిన మిల్లర్లు, వ్యాపారుల కన్ను పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాలపై పడింది. ఆయా రాష్ట్రాల్లో దళారులను పెట్టుకుని.. వరిధాన్యం కొనుగోలు చేసి.. ఇక్కడికి అక్రమంగా తరలిస్తున్నారు. అయితే ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమంగా ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. తాజాగా కర్ణాటక, ఏపీ నుంచి ధాన్యం లోడుతో రాష్ట్రానికి వచ్చిన లారీలు పట్టుబడుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ వడ్ల రవా ణా అరికట్టేందుకు రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 56 ఇంటర్-స్టేట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు చెక్ పోస్టుల్లో సీసీ కెమెరాలతో సర్వేలెన్స్ ఏర్పా టు చేసి, ఆకస్మిక తనిఖీలు చేస్తూ కట్టదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అగ్రిక ల్చర్, మార్కెటింగ్, కోఆపరేటివ్, పోలీసు శాఖల సమన్వయంతో ధాన్యం సేకరణ ప్ర క్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెబుతున్నారు. అ యితే కర్ణాటక ధాన్యం లారీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ- కర్ణాటక రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతమైన కృష్ణ వాసునగర్ చెక్‌పోస్టు వద్ద ఇటీవలనే అర్ధరాత్రి ఏడు ధాన్యం లారీలు రాగా ఒక లారీనే మాగనూరు పోలీసులు నల్లగట్టు సమీపంలో పట్టుకొన్నారు. దాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రులకు సమాచారం అందించారు. ఆ అధికారులు మరుసటి రోజు వరిధాన్యం లోడును పరిశీలించి, ఎలాంటి చర్యలూ తీసుకోకుండానే కర్ణాటక పంపించారు. రాష్ట్రంలో రావాణాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర సరిహద్దుల్లో 15 చెక్ పోస్టులు ఉండేవి. వాటిని తొలగించడం, సివిల్ సప్లయి అధికారులు సైతం ఏర్పాటు చేశామన్న ఇంటర్ స్టేట్ చెక్ పోస్టుల్లో సిబ్బంది పర్యవేక్షణ లోపించడం, కొన్ని చెక్ పోస్టుల్లో సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతోనే కర్ణాటక, ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం ధాన్యం వస్తున్నట్లు సమాచారం.సన్నధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ ఇవ్వడంతోనే ఇతర రాష్ట్రాల రైతులు తెలంగాణకు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. నిత్యం చెక్ పోస్టులపై మానిటరింగ్ చేయాల్సిన రాష్ట్ర ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు సైతం చోద్యం కారణంగా యథేచ్ఛగా ధాన్యం తెలంగాణకు వస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ ఉన్నతాధికారులు స్పందించి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఏపీ నుంచి ధాన్యం తెలంగాణకు రాకుం డా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో వాడపల్లి, సాగర్ వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయినప్పటికీ అక్రమ రవాణా ఆగడం లేదు. మిర్యాలగూడ మండలంలోని అలగడప గ్రామ సమీపంలో బుధవారం రాత్రి సమయంలో 11 లారీలను పట్టుకుని పోలీసులు కేసులు నమోదు చేశారు. అదే సమయంలో మరికొన్నింటిని వదిలేశారనే విమర్శలు వస్తు న్నాయి. గత యాసంగిలోనూ వాడపల్లి అం తర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఏపీ నుంచి వచ్చిన 7 ధాన్యం లారీలను సీజ్ చేశారు. ఇప్పుడు మ ళ్లీ వానాకాలంలో పునరావృతమవుతోంది. ఏపీ నుంచి వచ్చిన ఎనిమిది లారీలను ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కట్టుకాసారం రైతులు గత సోమవారం పట్టుకున్నారు. గతేడాది కూడా వందలాది వరిధాన్యం లారీలు ఏపీ నుంచి కట్టుకాసారం మీదుగా తెలంగాణకు వచ్చాయి. పోలీసులు, సంబంధిత అధికారులకు సమాచారం అందించినా పెద్దగా ఫలితం లేకపోవడంతో.. నేరుగా రైతులే రంగంలోకి దిగి ఏపీ లారీలను అడ్డుకున్నారు.డ్రైవర్లు సమాధానం కూడా చెప్పకుండా లారీలను అక్కడే వదిలి వెళ్లిపోయారు. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి చెక్ పోస్టులను నిత్యం పర్యవేక్షణ చేస్తూ అక్రమంగా ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేస్తారా..? లేకుంటే నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తూ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేస్తారా? అనేది చూడాలి మరి!

# జాతీయ రహదారిపై కారు దగ్ధం





కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి వద్ద చెన్నై కలకత్తా జాతీయ రహదారిపై వెళుతున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో మొత్తం ఏడుగురు ప్రయాణికులు ఉండగా వారంతా ఒక్కసారిగా అప్రమత్తమై కారు రోడ్డుపై నిలిపివేసి బయటికి పరుగులు పెట్టారు. జంగారెడ్డిగూడెం తాడ్వాయి నుండి విజయవాడ కనకదుర్గమ్మ తల్లి దర్శనానికి మారుతి ఎర్టిగా కారు లో కుటుంబ సభ్యులు బయలుదేరారు. జంగారెడ్డిగూడెం నుండి వీరవల్లి వచ్చేసరికి ఒకసారిగా పొగలు చెలరేగి మంటలు వ్యాపించాయి. వీరవల్లి పోలీసు ప్రమాద స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలు అదుపు చేశారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే కారు పూర్తిగా దగ్ధం అయింది

# ఎన్నికలనుంచి తప్పుకోవాలని బెదిరింపు లేఖ



కొమురం భీం ఆసిఫాబాద్ నామినేషన్ విత్డ్రా చేసుకోవాలని గన్ తో బెదిరింపులు కలకలం రేపాయి. సర్పంచ్ అభ్యర్థి మామ బాపుకు దళం పేరుతో గుర్తు తెలియని వ్యక్తి లెటర్ ఇచ్చాడు. చింతలమానేపల్లి మండలం ? రణవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ మద్దతుతో జాడి దర్శన పోటీ చేస్తున్నాడు. అయనకు మాజీ ఎమ్మెల్యే కోనప్ప మద్దతు వుంది. పనిమీద బయలుదేరిన మామ బాపుకు స్కూటీపై వచ్చిన వ్యక్తి లెటర్ ఇచ్చి గన్ తో బెదిరించాడు. “నామినేషన్ వెనక్కి తీసుకో? లేకపోతే ప్రాణహాని” హెచ్చరించాడు. దళం పేరుతో ఇచ్చిన లెటర్ పై పోలీసులు విచారణ ప్రారంభించారు. ఫేక్ లెటర్ గా పోలీసులు భావిస్తున్నారు. గన్ తో బెదిరింపు వ్యవహారంపై కౌటాల సీఐ సంతోష్ కుమార్ లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## నగరపాలక సంస్థలో ఘనంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి
## నివాళులు అర్పించిన కమిషనర్ ఎన్.మౌర్య,



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి కమిషనర్ ఎన్. మౌర్య, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, సంఘ సంస్కర్తగా ఆయన అందించిన సేవలు అజరామరం అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాటు పడిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక చట్టాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అటువంటి మహనీయుడు చూపించిన దారిలో నడిచి సమసమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, ఏసీపీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాజ్యాంగ నిర్మాత భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని తో పాటు వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కోటనెమలిపురిలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



రాజుపాలెం, పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం కోటనెమలిపురి గ్రామం లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ రాజుపాలెం మండలం సత్తెనపల్లి మండల ఇన్చార్జి సంద్రపాటి బాబు మాదిగ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కోట ప్రభుదేవా మాదిగ, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శేషం సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు బుదాల శ్యాంబాబు మాదిగ సంద్రపాటి సాగర్ మాదిగ అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు గ్రామ పెద్దలు కంభంపాటి సల్మాన్, సంద్రపాటి నాగేశ్వరావు, వర్ల వెంకటేశ్వర్లు, నందిగం బాబు, అంకాల ఏసు, వర్ల శ్రీను, బుదాల సాంబయ్య, సంద్రపాటి చిన్న ఇశ్రాయేలు, సంద్రపాటి పెద్ద ఇజ్రాయిల్ వరల శివ బొక్క శేషారావు మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారులు న్యాయం చేయలేదనికారంపూడి లో రైతు గుండెపోటుతో మృతి
## కార్యాలయం ఎదుట శవంతో బంధువులు ఆందోళన




కారంపూడి, పొలం విషయంలో అధికారులు న్యాయం చేయకపోవడంతో ఉద్రేకానికి లోనై కారంపాడి కి చెందిన బత్తుల. ముసలయ్య గుండెపోటుతో మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. దీంతో మృతుని బంధువులు ముసలయ్య మృతదేహంతో తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. తమ పొలాన్ని వేరే వారు ఆక్రమించుకొని రాళ్లు పాతినా రెవిన్యూ అధికారులు పట్టించుకోలేదని, దీనితో మనోవేదనకు గురై ముసలయ్య గుండెపోటుతో శనివారం మృతి చెందడని బంధువులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని ముసలయ్య మృతదేహాన్ని తహసీల్దార్ కార్యాలయం ముందు ఉంచి మృతుని బంధువులు ఆందోళన చేశారు.

# అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బాధితుల సంబరాలు



హనుమకొండ ఏపీబీ కి దొరికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అరెస్టు కావడంతో మా ఉసురు తగిలిందనీటూ బాధిత రైతులు బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కలెక్టరేట్ ముందు సంబరాలు జరుపుకున్నారు. శనివారం జిల్లాలోని దామెరకు చెందిన నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. .

తమ భూములకు సరైన పరిహారం అందజేయకుండా అదనపు కలెక్టర్ వెంక ట్ రెడ్డి అడ్డుకున్నాడని ఆరోపించారు. అందుకే మా ఉసురు తగిలిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. నిన్న రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి రైతులను చాలా ఇబ్బంది పెట్టాడని వాపోయారు. భూ పరిహారం విషయంలో మా వినతిని కనీసం పట్టించుకోలేదన్నారు. ఇన్ని రోజులకు మా రైతుల ఉసురు తగిలిందని గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు హర్షం వ్యక్తం చేసారు.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు లెజెండ్ విద్యార్థి
# అభినందించిన కరస్పాండెంట్ రాజయ్య




కరీంనగర్, డిసెంబర్,06 రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు స్థానిక భగత్ నగర్ లోని లెజెండ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రేష్ట నందిని ఎంపికయ్యింది. ఈనెల 8 నుండి మూడు రోజులపాటు ఆదిలాబాద్ లో జరగనున్న 36వ సౌత్ జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆమె పాల్గొనున్నది. లెజెండ్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శ్రేష్ట నందిని రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ రాజయ్య హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో శ్రేష్ట నందినిని అభినందించారు. క్రీడలలో విద్యార్థులు రాణించాలని, క్రీడల ద్వారా శారీరక, మానసిక దారుఢ్యంబలపడుతుందని అన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలలో పాల్గొనేలా వారిని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. క్రీడలకు సంబంధించి విద్యార్థులకు కావలసినటువంటి వనరులు కల్పించి వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనారిటీ వర్గాల ఘర్షణ

సూర్యాపేట చింతలపాలెం మండలం కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం రాత్రి ఉద్రిక్తత నెలకొంది. అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది . ఒక వర్గం పై మరో వర్గం రాళ్లు గొడ్డలి కర్రలతో దాడికి దిగింది. షేక్ గఫూర్, షేక్ సైదా, ఇస్మాయిల్ వర్గం పై దాదా బుడే వర్గం దాడికి దిగింది. దాడిలో ఆరు బైకులు ఒక టాటా ఏసీ ధ్వంసం అయ్యాయి. ఎస్సీలు ఒక వర్గానికి మద్దతిస్తున్నారని కోణంలో మైనారిటీ కి చెందిన దాదా బుడే వర్గం దాడి చేసినట్లు ఆరోపణ. ఇరువురు మైనారిటీ సర్పంచ్ అభ్యర్థుల కావడమే వివాదానికి కారణమని ఆరోపణ. ఘటనతో గ్రామస్థులు భయాందోళనలో వున్నారు. పోలీస్ పహారాలో కిష్టాపురం గ్రామం వుంది...

## నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో లో గంజాయి పట్టివేత

గుంటూరు పలకలూరు రోడ్ లో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ముప్పిరి సుబ్బారావు (38) అనే వ్యక్తిని అరెస్ట్ చేశామని సౌత్ డీఎస్పీ బాణోదయ వెల్లడించారు. సుబ్బారావు వద్ద నుండి సుమారు 4 కిలో ల గంజాయి స్వాధీనం చేసుకున్నాం. సుబ్బారావు కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు... గంజాయి అమ్మితే డబ్బులు ఎక్కువ వస్తూ ఉండటంతో గంజాయి ఒరిస్సా నుండి తెచ్చి విక్రయిస్తున్నాడు. నిందితుడికి సహాయం చేస్తున్న మరియు గంజాయి వినియోగిస్తున్న మరో 7గురిని కూడా అరెస్ట్ చేశాం. అరెస్ట్ చేసిన వారిలో ఐదుగురిపై హత్యయత్నం మరియు హత్య కేసులలో రౌడీ షీట్లు తెరవబడి ఉన్నాయి. నిందితుడుకి గంజాయి సేవించే అలవాటు ఉండటంతో అతను సేవించడానికి తెచ్చుకొని దానిలో కొంత భాగం గంజాయిని బయట వ్యక్తులకు అమ్ముతున్నాడు. గంజాయి మొత్తని ఒరిస్సా లోని అల్సంధాపూర్ అనే చోట నుండి కిలో 2000/- రూపాయలకు కొనుగోలు చేశాడు.. గంజాయి సప్లై చేసే వారిపై నిఘా పెంచాం...గంజాయి విక్రయించిన ఎవరైనా వాడిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సౌదీ నుంచి మత పెద్దలు..
# ఎమ్మెల్యే హుమాయున్ కబీర్ హడావుడి

బెంగాల్, డిసెంబర్ 6 పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిబాద్ జిల్లాలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నుంచి సస్పెండైన ఎమ్మెల్యే హుమాయున్ కబీర్, ‘బాబ్రీ మసీదు తరహాలో’ ఓ మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైనా వెనక్కి తగ్గని కబీర్, ఈ కార్యక్రమాన్ని తన బల ప్రదర్శనకు వేదికగా మార్చుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సుమారు 25 బీఘాల (ఎకరాలు) స్థలంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికిపెద్ద ఎత్తున జనాలు వచ్చారు. సౌదీ అరేబియా నుంచి ఇద్దరు ఖాజీలు ప్రత్యేక కాన్వాయ్‌లో హాజరవుతున్నారని, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి కూడా మత పెద్దలు వస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం భారీగా భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 60,000 మందికి షాహీ బిర్యానీ ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమం మొత్తం బడ్జెట్ రూ. 60-70 లక్షలు ఉండొచ్చని అంచనా. మరోవైపు, ఈ కార్యక్రమంపై పరిపాలనాపరమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు, శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి-12పై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసేందుకు సుమారు 3,000 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. పార్టీని ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలతో గురువారమే టీఎంసీ నుంచి సస్పెండైన కబీర్, ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. భారీ భద్రత, రాజకీయ ఒత్తిళ్ల మధ్య కార్యక్రమం జరగనుండటంతో స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.

## రామేశ్వరంలో ఘోర ప్రమాదం

ముంబై, డిసెంబర్ 6 శబరిమలలో అయ్యప్పను దర్శించుకొని తిరిగి వస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన స్వాములు మృతి చెందారు. తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన రోడ్డు ప్రమాదం నాలుగు కుటుంబాల్లో విషాదం నింపింది. స్వామిని దర్శించుకొని వస్తూ వస్తూ నిద్ర వచ్చిందని మార్గ మధ్యలో కారు ఆపారు. అయితే ఆ రోడ్డులో వచ్చిన లారీ ఆ కారును ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న వారు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెళ్లి చూసే సరికి నలుగురు స్పాట్‌లోనే మృతి చెందారు. ఒకరు తీవ్ర గాయాలతో ఉన్నారు. ఆ వ్యక్తిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వారి మృతదేహాలను స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో ఉంచారు. వాటిని స్వగ్రామాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రామేశ్వరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు స్వస్థలం విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస కాగా, మరో వ్యక్తిది గజపతినగరం మండలం మరుపల్లి. గాయపడిన వ్యక్తిది కూడా ఆ ప్రాంతంగానే చెబుతున్నారు.

# ఇండిగో విమానాలు రద్దు

## రంగంలోకి దిగిన విమానయానశాఖ

## దిద్దుబాటు చర్యలు షురూ

## 4 రోజుల్లో 1700 విమానాలు రద్దు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 భారతదేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, ప్రతి నెలా కోటి మందికి పైగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తుంది. అయితే, గత 10-12 రోజులుగా ఇది తన అత్యంత దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. డిసెంబర్ ప్రారంభంలో, ప్రతిరోజూ 400-600 విమానాలు ఒక్కసారిగా రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ , ఇండోర్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళం నెలకొంది. ప్రజలు గంటల తరబడి క్యూలలో నిలబడ్డారు, టికెట్ ధరలు రెట్టింపు లేదా మూడు రెట్లు పెరిగాయి. సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తమైంది. ఇండిగోకు అసలు ఏమైంది? అని అందరి మదిలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఇండిగో విషయంలో ప్రభుత్వం తీసుకున్న 7 ప్రధాన చర్యలు తీసుకుంది

డిసెంబర్ 4, 2025న, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు ఒక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ఓసీఅం, ఆఉఅం, ౦౦ఎ, ఇండిగో సీనియర్ మేనేజ్‌మెంట్ పాల్గొన్నారు. ప్రయాణీకుల సౌకర్యాలపై పూర్తి శ్రద్ధ వహించాలని, పరిస్థితిని వెంటనే సాధారణ స్థితికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఇండిగో కార్యాచరణ సమస్యలను అర్థం చేసుకున్న ఆఉఅం, ఫిబ్రవరి 10, 2026 వరకు కొన్ని ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలలో సడలింపునిచ్చే ఒక మినహాయింపు కల్పించారు. ఆఉఅం ప్రతి 15 రోజులకు ఈ మినహాయింపును సమీక్షిస్తుంది. ఇండిగో నుంచి నిరంతరం పురోగతి నివేదికలను తీసుకుంటుంది, ముఖ్యంగా సిబ్బంది కొరత, నియామకాలపై దృష్టి సారిస్తుంది. అన్ని పైలట్ సంఘాలను వింటర్ వెకేషన్, వివాహ సీజన్లలో అధిక డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఇండిగోకు పూర్తి సహకారం అందించాలని కోరింది. ఇండిగోకు మరింత ఉపశమనం కలిగిస్తూ, ప్రస్తుతం శిక్షణ లేదా ఇతర పనులలో ఉన్న పైలట్‌లను కూడా ఫ్లయింగ్ డ్యూటీకి పంపడానికి అనుమతించింది. ప్రస్తుతం 12 ఈూఎ లను (ఆఉఅం అధికారులు, వీరు ఇండిగో నుంచి డెప్యూటేషన్ మీద ఉన్నారు) కూడా ఒక వారానికి విమానాలు నడపడానికి అనుమతించారు. ఇండిగో 12 లైసెన్స్ పొందిన ఈూఎ లను, సీనియారిటీ తక్కువగా ఉన్న వారిని, ఆఉఅం ఫ్లయింగ్ డ్యూటీ నుంచి మినహాయించింది. తద్వారా వారు ఆఉఅం తనిఖీలు, పరిశోధనలకు సహాయపడగలరు. ఇండిగో కంట్రోల్ సెంటర్‌లో కూడా తన బృందాన్ని ఏర్పాటు చేసింది, ఇది విమానాలను నిజ సమయంలో పర్యవేక్షిస్తుంది, ముఖ్యంగా ఆలస్యం, రద్దు, ప్రయాణీకుల సౌకర్యాలపై దృష్టి సారిస్తుంది. ఇండిగోలో ఇంత పెద్ద ఆపరేషనల్ లోపం ఎందుకు జరిగిందో తెలుసుకోవడానికి నలుగురు సభ్యుల విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఎవరి బాధ్యత ఏమిటో, మరింత మెరుగుదల చర్యలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో కూడా నిర్ణయిస్తుంది.

ప్రభుత్వం కొత్త నిబంధనలతో గందరగోళం

కేంద్ర ప్రభుత్వం కొత్త పైలట్ డ్యూటీ నిబంధనలుఅమలులోకి వచ్చాయి. ఇండిగో దీని కోసం సిద్ధంగా లేదు. జనవరి 2024లో, పైలట్ యూనియన్ ఢిల్లీ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో పైలట్‌ల ఎక్కువ పని గంటలు, అలసట కారణంగా విమాన భద్రత సమస్యను లేవనెత్తారు. హైకోర్టు ఆదేశాల మేరకు, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ) ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనల్లో మార్పులు చేసింది. ఈ నిబంధనలు రెండు భాగాలుగా అమలు చేయాలి. జూలై 1, 2025న, పైలట్‌లకు విశ్రాంతినిచ్చేందుకు ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ (ఈఊఒ) నిబంధనలు అమలులోకి వచ్చాయి. దీని ప్రకారం, ఎయిర్‌లైన్ కంపెనీలు పైలట్‌లకు వారానికి 36 గంటలకు బదులుగా 48 గంటల విశ్రాంతి, అంటే రెండు రోజుల వీక్లీ రెస్ట్ ఇవ్వడం తప్పనిసరి. ఈ సమయంలో సెలవులను వీక్లీ రెస్ట్‌గా పరిగణించడాన్ని నిషేధించారు. పైలట్ ఎంత తక్కువ అలసిపోతే, విమానం అంత సురక్షితంగా ఉంటుందనేది దీని లక్ష్యం. కానీ ఈ నిబంధనలు పైలట్‌ల లభ్యతను 15-20% తగ్గించాయి. రెండో దశలో, నవంబర్ 1 నుంచి, ఆఉఅం పైలట్‌లు, ఇతర సిబ్బందికి నిరంతర నైట్ షిఫ్ట్‌లపై కూడా నిషేధం విధించింది. ముందు వారానికి 36 గంటల విశ్రాంతి లభించేది, ఇప్పుడు 48 గంటలు తప్పనిసరి. అంటే, ప్రతి పైలట్ వారానికి దాదాపు ఒక రోజు తక్కువగా విమానం నడపవచ్చు. రాత్రి డ్యూటీని ఇంతకు ముందు రాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు పరిగణించేవారు, ఇప్పుడు ఉదయం 6 గంటల వరకు. అంటే, మరో గంట పెరిగింది. ఒక వారంలో పైలట్ కేవలం 2 నైట్ ల్యాండింగ్‌లు మాత్రమే చేయవచ్చు, ఇంతకు ముందు 6 వరకు అనుమతి ఉండేది.

రెండు రాత్రుల కంటే ఎక్కువ నైట్ డ్యూటీని నిరంతరం చేయకూడదు. అత్యంత ప్రమాదకరమైన నిబంధన ఏమిటంటే, విమానం రాత్రి 12 గంటల తర్వాత కూడా 1 నిమిషం నడిస్తే, మొత్తం డ్యూటీని నైట్ డ్యూటీగా పరిగణిస్తారు. పైలట్ మరుసటి రోజు ఉదయం 1-2 విమానాలను నడపలేడు.

4 రోజుల్లో 1700 విమానాలు రద్దు

ఆఉఅం సమావేశంలో, ఇండిగో పైలట్‌ల అసలు అవసరం గురించి తప్పుగా అంచనా వేసినట్లు అంగీకరించింది. కొత్త నిబంధనలు అమలులోకి వచ్చిన తర్వాత సిబ్బంది లభ్యత తగ్గుతుందని అర్థం చేసుకోవడంలో పొరపాటు జరిగింది. రోస్టర్ తయారు చేయడంలో ఆలస్యం, లోపం జరిగింది. ఫేజ్-2 కోసం సన్నాహాలు అసంపూర్తిగా ఉన్నాయి. కొత్త నిబంధనలు వచ్చిన తర్వాత ఇండిగో పైలట్‌లు, ఇతర సిబ్బంది కొరతను తీర్చలేకపోయింది. గత 4 రోజుల్లో ఇండిగో 1700 కంటే ఎక్కువ విమానాలను రద్దు చేసింది. ఢిల్లీలో అత్యధికంగా 225 విమానాలు రద్దు అయ్యాయి. పూణేలో 32 విమానాలు రద్దు. హైదరాబాద్ విమానాశ్రయంలో 3 రోజుల్లో 197 విమానాలు రద్దు కాగా బెంగళూరులో 102 విమానాలు రద్దు అయ్యాయి. ఇండిగో మొత్తం వ్యాపార నమూనా ఎక్కువ విమానాలు, తక్కువ ధర , వేగవంతమైన టర్న్‌అవుట్‌పై ఆధారపడి ఉంటుంది. దీనిలో 70% కంటే ఎక్కువ విమానాలు రాత్రి లేదా అర్ధరాత్రి వరకు నడుస్తాయి. చిన్న చిన్న మార్గాల్లో పదేపదే విమానాలు నడుపుతారు. కొత్త నిబంధనలు వచ్చినప్పుడు పైలట్‌లు ఒక్కసారిగా తగ్గిపోయారు. అతి పెద్ద తప్పు ఏమిటంటే, ఇండిగో 18-20 నెలల సమయం లభించినప్పటికీ, కొత్త నిబంధనల ప్రకారం పైలట్‌లను పెంచలేదు. మిగిలిన ఎయిర్ ఇండియా, విస్తారా, ఆకాశా ఎయిర్ వంటి ఎయిర్‌లైన్స్ ఇప్పటికే పైలట్‌లను నియమించుకున్నాయి. ఇండిగో ఈ మార్పును నిర్వహించలేకపోయింది. ఫలితంగా, నవంబర్ చివరి వారం నుంచి డిసెంబర్ మొదటి వారం వరకు ప్రతిరోజూ వందలాది విమానాలు రద్దు అయ్యాయి. వేల మంది ప్రయాణికులు 24 గంటల పాటు ఆకలితో, దాహంతో విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. విమాన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. స్టాక్ మార్కెట్‌లో కంపెనీ షేర్లు 10-12% వరకు పడిపోయాయి.



ప్రభుత్వం మధ్య మార్గ పరిష్కారం

ప్రయాణీకుల తీవ్ర ఇబ్బందులు , మొత్తం విమానయాన వ్యవస్థ కూలిపోతుందనే భయంతో ఆఉఅం వెనక్కి తగ్గింది. డిసెంబర్ 5, 2025న, తక్షణ ఉపశమనం కలిగిస్తూ, ఇప్పుడు విమానం రాత్రి 12 గంటల తర్వాత కొంచెం నడిస్తే, దానిని పూర్తి నైట్ డ్యూటీగా పరిగణించబోరని ప్రకటించింది. అంటే, పైలట్ మరుసటి రోజు ఉదయం విమానాన్ని సులభంగా నడపగలడు. వీక్లీ రెస్ట్‌కు బదులుగా సెలవు ఇవ్వకూడదనే నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. పౌర విమానయాన శాఖ మంత్రి అన్ని ఎయిర్‌లైన్స్ కంపెనీలకు విమానాలు రద్దు అయితే పూర్తి రీఫండ్ ఇవ్వాలని ఆదేశించారు. అలాగే చిక్కుకుపోయిన వారికి హోటల్‌లో వసతి కల్పించాలని కోరారు.

ఆఉఅం ఇండిగోపై నిఘా

ప్రతి 15 రోజులకు ఎంత మంది పైలట్‌లను పెంచారు . రోస్టర్‌ను ఎలా సరిదిద్దారు అనే దానిపై పూర్తి నివేదికను సమర్పించాలి. ఫిబ్రవరి 10, 2026 నాటికి కొత్త నిబంధనలను 100% ఎలా పాటిస్తారో తెలియజేస్తూ 30 రోజుల్లో రోడ్‌మ్యాప్ సమర్పించాలి. భద్రతకు సంబంధించిన ఇతర నిబంధనలలో ఎటువంటి సడలింపు ఉండదఇండిగో క్షమాపణలు చెప్పింది. డిసెంబర్ 10-15 నాటికి చాలా విమానాలు సాధారణ స్థితికి వస్తాయని, జనవరి నాటికి అంతా పూర్తిగా సర్దుబాటు అవుతుందని తెలిపింది. కంపెనీ ఇప్పుడు వేగంగా పైలట్‌లను నియమించుకుంటోంది. రోస్టరింగ్ సిస్టమ్‌ను మారుస్తోంది. కానీ ఈ మొత్తం వ్యవహారం ఒక పెద్ద పాఠం నేర్పింది, అదేమిటంటే భారతదేశంలో విమానయానం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఒకే కంపెనీ 60% కంటే ఎక్కువ మార్కెట్‌ను కలిగి ఉంది. ఒకవేళ అది కుప్పకూలితే, మొత్తం విమానయాన వ్యవస్థ కుప్పకూలుతుంది. రాబోయే 5 సంవత్సరాలలో వేల మంది కొత్త పైలట్‌లు, వందలాది కొత్త విమానాలు అవసరమని ప్రభుత్వం, ఇతర ఎయిర్‌లైన్స్ కూడా అర్థం చేసుకున్నాయి, లేకపోతే ఇలాంటి సంక్షోభాలు మళ్లీ మళ్లీ వస్తాయి.

## చుక్కలను అంటుతున్న టికెట్ ధరలు..

హైదరాబాద్, డిసెంబర్ 6 ఇండిగో విమానాల రద్దుతో ఏర్పడిన సంక్షోభాన్ని ఇతర విమానయాన సంస్థలు అవకాశంగా మలుచుకున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచాయి. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. విమానయాన సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో, ఇండిగో సర్వీసులు రద్దయిన మార్గాల్లో టికెట్ ధరలను కేంద్రం క్రమబద్ధీకరించింది. కొత్తగా నిర్ణయించిన ఛార్జీలను తప్పనిసరిగా పాటించాలని అన్ని విమానయాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చేవరకు ఈ ఆదేశాలు పాటించాలని తెలిపింది. ఇండిగో సర్వీసుల రద్దు కావడంతో ఇతర విమానయాన సంస్థలు టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా మూడు నుంచి పది రెట్లు అధికంగా టికెట్లు విక్రయిస్తున్నాయి. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం ఢిల్లీ - బెంగళూరు విమాన టికెట్ ధర రూ.1,02,000, చెన్నై - ఢిల్లీకి రూ. 90,000 లకు చేరింది. ఢిల్లీ ? ముంబై టికెట్ ధర ఏకంగా రూ.54,222 పలికింది. ముంబై - శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ.10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ.62,000కు పెరిగింది.

## హైదరాబాద్ లో ఆపరేషన్ కవచ్

హైదరాబాద్, డిసెంబర్ 6 తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం నగరంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడానికి, నేరస్థులను అరికట్టడానికి హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ శనివారం5) రాత్రి 10:30 గంటల నుండి 'ఆపరేషన్ కవచ్'పేరుతో ఒక భారీ తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం హైదరాబాద్ పోలీసుల చరిత్రలో ఒక ప్రత్యేకమైనది, ఇందులో ఒకేసారి 5,000 మందికి పైగా పోలీసులను మోహరించారు, వీరు నగరంలోని 150 ముఖ్యమైన ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ భారీ తనిఖీ కార్యక్రమానికి స్వయంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. సజ్జనార్ నాయకత్వం వహించారు. ఇందులో లా ఒ ఆర్డర్, ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్‌తోపాటు సాయుధ రిజర్వ్, బ్లూ కోట్స్, పెట్రోలింగ్ బృందాలు కూడా పాల్గొన్నాయి. ఇది సమన్వయంతో కూడిన ప్రయత్నం, దీని లక్ష్యం నగరంలోని ప్రతి మూలలో భద్రతా వాతావరణాన్ని సృష్టించడం, అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్టడం. ఈ కార్యక్రమం కింద, ప్రధాన కూడళ్లు, హోటళ్లు, లాడ్జీలు, బస్ స్టాప్‌లు, రైల్వే స్టేషన్లలో విస్తృతమైన తనిఖీలు చేశారు. పోలీసు బృందాలు ద్విచక్ర, ఫోర్ వీలర్స్ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశాయి., అనుమానితులను ప్రశ్నించారు. వారి పత్రాలను పరిశీలించారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులు లేదా తప్పుడు పత్రాలతో తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించేవారిపై ప్రత్యేక దృష్టి సారించారు. భద్రతా కార్యక్రమంలో పోలీసులకు పూర్తి సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సి.వి.సజ్జనార్ నగరవాసులను కోరారు. "ఈ కార్యక్రమం మీ భద్రత కోసం. మీకు ఏదైనా అనుమానాస్పద కార్యకలాపం లేదా వ్యక్తి కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందించండి" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలో నేరాలకు తావుండదని, పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

## ఇండిగో విమానాలకు చార్జీలు రీ ఫండ్

ముంబై, డిసెంబర్ 6 రెండు రోజులుగా ఇండిగో విమానాల్లో ఏర్పడిన గందరగోళం ప్రయాణీకుల ప్రణాళికలను పూర్తిగా మార్చేసింది. చాలా మంది ప్రయాణికులు గంటల తరబడి విమానాశ్రయాలలో చిక్కుకుపోయారు. కొందరికి కనెక్టింగ్ ఫ్లైట్స్ మిస్ అయ్యాయి. మరికొందరు తమ మొత్తం ట్రిప్‌ను రద్దు చేసుకోవలసి వచ్చింది. పరిస్థితి విషమించడంతో, ఫిర్యాదులు పెరగడంతో ఎయిర్‌లైన్ ముందుకు వచ్చింది. మీ ప్రయాణం ఈ తేదీ వరకు ఉండి, మీరు టికెట్‌ను రద్దు చేయాలనుకుంటే డబ్బులు తిరిగి ఇచ్చేస్తుంది. అయితే, ఎలాంటి కోత లేకుండా మీకు పూర్తి రీఫండ్ లభిస్తుంది. అదేవిధంగా, మీరు తేదీ లేదా సమయాన్ని మార్చాలనుకుంటే, దాని కోసం కూడా ఎటువంటి అదనపు ఛార్జీలు తీసుకోదు. ఈ మొత్తం గందరగోళంలో ప్రణాళికలు తారుమారైన ప్రయాణికులకు ఇప్పుడు కొంత ఉపశమనం లభిస్తుంది. ఎప్పటి వరకు టికెట్ రద్దు చేసి పూర్తి రీఫండ్ పొందవచ్చో తెలుసుకోండి. ఇండిగో ఎయిర్లైన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో సమాచారం షేర్ చేసింది. డిసెంబర్ 5 నుంచి డిసెంబర్ 15 మధ్య ప్రయాణించే టిక్కెట్లను రద్దు చేస్తే, పూర్తి రీఫండ్ ఏ ఖాతా నుంచి చెల్లింపు జరిగిందో అదే ఖాతాకు పంపుతామని తెలిపింది. ఎవరైనా తమ ప్రయాణ తేదీని మార్చుకోవాలనుకుంటే, అదనపు ఛార్జీలు లేకుండానే ఇది చేయవచ్చు. చివరి నిమిషంలో విమానాలు రద్దు అయినా టిక్కెట్లు తిరిగి బుక్ చేసుకోవడానికి సమయం లేదా అవకాశం లేని ప్రయాణికులకు ఈ నిర్ణయం ప్రత్యేకంగా సహాయపడుతుంది. ఎయిర్లైన్ కూడా క్షమాపణలు చెప్పింది. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపింది. ఈ చర్యతో కనీసం ఆర్థిక నష్టం జరగదు. ప్రజలు వారి ప్రయాణ ప్రణాళికలను తిరిగి చేసుకోవచ్చు. కంపెనీ మరొక ముఖ్యమైన విషయాన్ని తెలిపింది. చాలా కాలంగా విమానాశ్రయంలో ఎదురుచూస్తున్న ప్రయాణికులకు ఆహారం, పానీయాల సౌకర్యం కల్పించింది. సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా లాంజ్ కూడా ఏర్పాటు చేశారు. తద్వారా వారు రద్దీ లేదా ఒత్తిడిని ఎదుర్కోకుండా ఉంటారు. సిబ్బంది సంఖ్యను కూడా పెంచారు, తద్వారా ప్రయాణికులకు తక్షణ సహాయం అందుతుంది. గత రెండు రోజుల్లో వేల మంది ప్రయాణికులు గంటల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఆ తర్వాత ఈ చర్యలు చాలా అవసరం. కనీసం ప్రాథమిక అవసరాలు తీరుతాయని, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని ఎయిర్లైన్ నిర్ధారించడానికి ప్రయత్నించింది. ఇండిగో కార్యకలాపాలకు సంబంధించిన సమస్యల ప్రభావం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపించింది. ఒక్క ఢిల్లీ విమానాశ్రయంలోనే శుక్రవారం 225 విమానాలను రద్దు చేయాల్సి వచ్చింది. ఇందులో 135 బయలుదేరే విమానాలు, 90 ల్యాండింగ్ విమానాలు ఉన్నాయి. చెన్నైలో కూడా పరిస్థితి విషమించడంతో సాయంత్రం ఆరు గంటల వరకు అన్ని విమానాలను నిలిపివేశారు. ఇది ఎంత పెద్ద గందరగోళమో అర్థం చేసుకోవచ్చు. ఒక రోజు ముందు, గురువారం నాడు దాదాపు 400 విమానాలు రద్దు అయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎయిర్లైన్ పూర్తి రీఫండ్, ఛార్జీలు లేకుండా రీబుకింగ్ చేయడం ప్రయాణికులకు ఉపశమనం కలిగిస్తుంది.

## భారత్ ఐటీ నిపుణుల్లో టెన్షన్

హైదరాబాద్, డిసెంబర్ 6 అమెరికాలో హెచ్-1బీ (ఊ-1ః) వీసాల వినియోగంపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అగ్రశ్రేణి టెక్ కంపెనీలు స్థానిక అమెరికన్ ఉద్యోగులను తొలగిస్తూ, అదే సమయంలో వేల సంఖ్యలో విదేశీ నిపుణులను నియమించుకోవడంపై సీనియర్ సెనేటర్ రూబెన్ గాలెగో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని ఆయన ట్రంప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామం హెచ్-1బీ వీసాలపై ఎక్కువగా ఆధారపడే భారతీయ టెక్ నిపుణులపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ మేరకు కార్మిక శాఖ కార్యదర్శి, యూఎస్‌సీఐఎస్ డైరెక్టర్, అటార్నీ జనరల్‌కు రాసిన లేఖలో గాలెగో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధికి నైపుణ్యం కలిగిన వలసదారులు అవసరమే. కానీ, ఆ కార్యక్రమాలు అమెరికన్ ఉద్యోగులను తొలగించడానికి లేదా వారి స్థానాన్ని భర్తీ చేయడానికి ఒక మార్గంగా మారకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. కొన్ని పెద్ద టెక్ కంపెనీలు లక్షలాది మంది స్థానిక ఉద్యోగులను తొలగించాయని, అదే సమయంలో 2025 ఆర్థిక సంవత్సరంలో 30,000 మందికి పైగా విదేశీ నిపుణులకు హెచ్-1బీ వీసాలు పొందాయని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీలలో యువ అమెరికన్ ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని గాలెగో గణాంకాలతో సహా వివరించారు. 2023 జనవరిలో 21-25 ఏళ్ల మధ్య వయసున్న ఉద్యోగుల వాటా 15 శాతం ఉండగా, 2025 జులై నాటికి అది 6.7 శాతానికి పడిపోయిందని తెలిపారు. ఒకవైపు అమెరికన్ యువతకు ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతుంటే, కంపెనీలు విదేశీ నియామకాలకు ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. హెచ్-1బీ వీసాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రారంభించిన 'ప్రాజెక్ట్ ఫైర్‌వాల్' అమలు తీరుపై ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. ఈ పరిణామాలను భారత ఐటీ పరిశ్రమ నిశితంగా గమనిస్తోంది. అమెరికాలో హెచ్-1బీ వీసాలు పొందుతున్న వారిలో భారతీయులే అత్యధికం. ఒకవేళ అక్కడి ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తే, అమెరికాలో ఉద్యోగాలు ఆశిస్తున్న వేలాది మంది భారతీయ ఇంజనీర్లు, ఐటీ నిపుణుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

## రూపాయి ఒత్తిడిలో ఉంది...

ముంబై, డిసెంబర్ 6 అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90 కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ.. రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి

# బీసీ రిజర్వేషన్ల సాధనకై ఆత్మహత్య చేసిన సాయి ఈశ్వర చారి కి ఘన నివాళులు.

### రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, ఆత్మాహుతికి పాల్పడడం బాధాకరం.
### సాయి ఈశ్వర చారి త్యాగం తెలంగాణ బీసీ సమాజం ఎప్పటికీ మరువదు.
### పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక ఎన్నికలలో, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పలుమార్లు హామీలు ఇచ్చి, ఇచ్చిన హామీ నెరవేరడంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లాకు చెందిన సాయి ఈశ్వర చారి గురువారం రోజున హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో హుటాహుటిన గాంధీ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించగా పరిస్థితి విషమించి శుక్రవారం రోజున తుది శ్వాస విడిచారని, ఎవరు కూడా ఇలాంటి అఘాయిత్యాలకు, ఆత్మ బలిదానాలకు, పాల్పడవద్దని పొలాస నరేందర్ కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ సాయి ఈశ్వర్ చారి త్యాగం తెలంగాణ బీసీ సమాజం ఎన్నటికి మర్చిపోదని, సాయి ఈశ్వర చారి కుటుంబానికి ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇవ్వాలని, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని పొలాస నరేందర్ కోరారు.

సాయి ఈశ్వర చారి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, తక్షణమే ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లు ఆమోదించి రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా షెడ్యూలు తొమ్మిదిలో చేర్చాలని, అందుకుగాను రాష్ట్ర జాతీయ పార్టీలకు చెందిన 16 మంది ఎంపీలు పార్లమెంట్లో ప్రశ్నించాలని, పార్లమెంటును స్తంభింపజేయాలని,లేదా ఎంపీ పదవులకు రాజీనామాలకు సిద్ధపడాలని పొలాస నరేందర్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చింతలకోటి రామస్వామి గౌడ్, ఉయ్యాల భూమయ్య గౌడ్, కత్రోజు ప్రభాకర్, బుర్ర దశ గౌడ్, భోగి కారి రాజయ్య, కనపర్తి హనుమాన్లు, నాయి బ్రాహ్మణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు.

### గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి పై అవగాహన,
### వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి అని వేములవాడ రూరల్ ఎస్సై మండలంలోని 17 గ్రామాలలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి విభేదాలు సృష్టించవద్దు అని ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దు అని ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఓటరు నియమావళిని తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాటించవలసిన నిబంధనలు, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల పేరుతో గ్రామాలలో వర్గాలు లేదా విభేదాలు సృష్టించడం పూర్తిగా చట్ట విరుద్ధం, సామరస్య వాతావరణాన్ని కాపాడాలి, ఓటర్లు మద్యం, నగదు,



ఉచితల పంపిణీ లాంటి ప్రలోభాలకు లోన్ కాకుండా ఉండాలి అని కోరారు. ఇటువంటి పంపిణీకి పాల్పడే వారిపై, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా ఎన్నికల సందర్భంలో విద్వేషపూరిత పోస్టులు లేదా అభ్యంతర కంటెంట్ ను షేర్ చేస్తే, వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

నిష్పక్షపాతంగా, భయం లేకుండా ఓటు హక్కును ప్రజలు వినియోగించుకోవాలని ఎస్ఐ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల నియామావళి పటిష్టంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనవసరంగా కేసులు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బంది పడకూడదు అని ఆయన హెచ్చరించారు.

# జింకల వేట కేసు

## మాజీ ఎమ్మెల్యే సోదరుడి కొడుకు అరెస్టు

ఖమ్మం సత్తుపల్లిలోని నీలాద్రీ అర్బన్ పార్క్ లో జింకల వేట కేసులో అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరావు సోదరుడి కొడుకు మచ్చా రఘు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు ఫారెస్ట్ అధికారులు. మొత్తం నలుగురు నిందితులు వన్యప్రాణులను వేటాడినట్లు గుర్తించి ఈ నెల ఒకటవ తేదిన పంతంగి కృష్ణ, సోంటి శ్రీరామ్ ప్రసాద్ ను ఏ1, ఏ3 గాచేర్చి రిమాండ్ కు తరలించారు...పరారీ లోఉన్న మరో ఇద్దరు మచ్చ రఘు, కుంజ భరత్ ఈ రోజు అదుపులోకి తీసుకొని ఏ2,ఏ4 గా చేర్చి ఫారెస్ట్ యాక్ట్?1967, వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్?1972లోని సంబంధిత విభాగాల పై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.గత కొద్ది రోజుల క్రితం సత్తుపల్లిలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో అడవి జింకలను సైలెన్సర్లు బిగించిన తుపాకులతో వేటాడి వన్య ప్రాణులను హతమార్చి ఓ విందు లో వడించినట్లు వచ్చిన ఆరోపణలతో అటవీ శాఖ ఉన్నతాధికారులు రెండు రోజులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఈ నెల ఒకటవ తేదిన ఇద్దరిని ఈ రోజు మరో ఇద్దర్ని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు...మొత్తం గా నలుగురు నిందితులను రిమాండ్ కు తరలించారు.అక్రమ వేట, అడవి జంతువులను చంపడం మరియు అటవీ వనరులను నాశనం చేయడం వంటి చర్యలపై అటవీ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్, ఖమ్మం తెలిపారు.అటవీ ప్రాంతాల్లో ఇలాంటి అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

# కోర్టు బార్ హాల్లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.

### పూలమాలలు వేసి నివాళులర్పించిన న్యాయవాదులు.
### వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ వర్ధంతి వేడుకలు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో శనివారం రోజున బార్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గుజ్జే మనోహర్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్, బీమా మహేష్ బాబు, ఓద్యారం వేణు, పొత్తూరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** భారత స్వాతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ శాస్త్రజ్ఞుడు, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, కేంద్ర కార్మిక మంత్రిగా, కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఎంతో సమర్థవంతంగా పనిచేశారని స్త్రీల, దళితుల, రాజకీయ స్వేఛ్ఛ రాజకీయ హక్కులను సమర్థిస్తూ విశేష కృషి చేశారని కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ వర్ధంతి సందర్భంగా వేములవాడ ఉత్తర తెలంగాణ జిల్లాలకు సంబంధించిన బిసి సాధికారిత సంఘం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బాంబే హైకోర్టులో వకీలుగా పనిచేస్తూనే దళితుల విద్యావ్యాప్తికి, సామాజిక ఆర్థిక ప్రగతికి, ఉన్నతీకరణకు పనిచేశారని, దళితులు, బడుగు, బలహీనవర్గాలు, అట్టడుగు వర్గాల, దారిద్ర రేఖకు దిగువనున్న వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా, రాజకీయంగా ఎదుగుదల చెందాలన్నా లక్ష్యంతో ముందుకెళ్లాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని, ఆయన సిద్ధాంతాలను, ఆదర్శాలను, ఆశయాలను, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కొనసాగించాలని ప్రభుత్వాలను కొండా దేవయ్య, పొలాస నరేందర్ లు కోరారు.

ఈ కార్యక్రమంలో ఉయ్యాల భూమయ్య, కనపర్తి సుధాకర్, పిన్నింటి హనుమాన్లు, చింతలకోటి రామస్వామి గౌడ్, బుర్ర దశ గౌడ్, కాసర్ల శ్రీనివాస్, గోగికారి రాజు, గోగికారి రాజేష్, నాయి బ్రాహ్మణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కి దళిత యువజన సంఘ నాయకులు ఘన నివాళులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 06 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం జోగిపేట పట్టణంలో అంబేద్కర్ సంఘ నాయకులు,ఘన నివాళులు అర్పించారు. జోగిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు భుజంగరావు, మాట్లాడుతూ.. ప్రజలందరికి సమాన హక్కులు, స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అందరం రాజ్యంగ విలువలు కాపాడాలని ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఉమ్మడి పార్టీల సర్పంచ్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్ని పార్టీల నాయకులు మద్దతు





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 06 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలోని సర్పంచ్ అభ్యర్థి సరళ సోనియా-కిరణ్ కు కాంగ్రెస్ పార్టీ,బీజేపీ పార్టీ,టీఆర్ఎస్ పార్టీ,కూల సంఘాల నాయకులు ఉమ్మడి అభ్యర్థి కి మద్దతుగా తెలుపు ప్రచారం నిర్వహించారు. శనివారం రోజున ఉదయం ప్రచారంలో భాగంగా సీనియర్ న్యాయవాది కారుకూరి సురేందర్ పాల్గొని వారు మాట్లాడుతూ... కొర్విచెల్మ అభివృద్ధిలో భాగంగా అన్ని పార్టీల నాయకులతో,మాట్లాడి గ్రామపంచాయతీ పరిధిలోని కూల సంఘాల నాయకులు మరియు ప్రజల కోరిక మేరకు కొర్విచెల్మ గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా సరళ సోనియా-కిరణ్ కు మద్దతుగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటి ఇంటికి వెళ్ళి ప్రచారం చేయడం జరిగిందని తెలుపారు.ఈ ప్రచారంలో భాగంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ కోరిక మేరకు కొర్విచెల్మ గ్రామం పంచాయతీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు,పాల్గొనడం జరిగింది,వారు స్థానిక నాయకులతోపాటు ఇంటి ఇంటికి వెళ్ళి ప్రచారం చేయడం చేసినవారు ధరణి మధుకార్,రేంక రవి,సందేల శేశీ,

కుమ్మరికుంట ప్రశాంత్, లెగిశెట్టి హరీష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని వేణు,మౌళి సార్,ముత్తె వేంకటేష్,సీనియర్ నాయకులు కారుకురి బాలయ్య,తిరుపతి, ముద్దసాని తిరుపతి, మల్యాల రమేష్,అప్పని తిరుపతి,రమేష్, హనుమాన్లు, రాజయ్య,సీనియర్ సీజన్ అధ్యక్షుడు సేపురీ శంకర్ గౌడ్,గ్రామం వివిధ పార్టీల నాయకులు,రాజయ్య, లచ్చన్న,అత్తయ్య, కార్యకర్తలు,కూల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య తగ్గాలంటే వైన్ షాపు తరలించాలి




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 6 డిసెంబరు 2025**మణికొండ సాయిరాం కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ మరియు లాలమ్మ గార్డెన్స్ కూడలి సమీపంలో తరచు ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న విషయం పురజనులు అందరికీ తెలిసిన విషయమే. ఇక ముఖ్యంగా ఈ ప్రాంతంలో వైన్ షాపు, హెూటల్ మరియు బార్ అండ్ రెస్టారెంట్ నెలకొన్న కారణంగా ట్రాఫిక్ సమస్య మరింత జటిలమైనది. ప్రతి రోజు కొన్ని వందల సంఖ్యలో వాహన దారులు ఈ కూడలి గుండా ప్రయాణం చేస్తూ ఉంటారు, ఈ ప్రాంతంలో అంబులెన్స్ వాహనం లేక ఫైర్ ఇంజన్ వెళ్లాలంటే సాధ్య పడే విషయం కాదు. ఇంత జటిలమైన ట్రాఫిక్ సమస్య ఉన్న కూడలిలో అబ్కారీ డిపార్ట్మెంట్ వారు మరియొక వైన్ షాపుకు లైసెన్సులు మంజూరు చేయడం పై స్థానిక ప్రజలు తీవ్ర అగ్రహవేషాలు వ్యక్త పరుస్తున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని శనివారం రోజున స్థానికులు యాదయ్య, సత్యనారాయణ, నర్సింహ రావులతో పాటు స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సుమ నళిని తది తరులు రంగారెడ్డి జిల్లా అబ్కారి డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ వినతి పత్రంపై డి.సి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.




# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలిమేల రాజు మద్దతుగా మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 06 :** మంచిర్యాల నియోజకవర్గం లక్షెట్టిపేట మండలంలో వెంకట్రావుపేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిని నెలిమేల రాజు గెలుపు కోసం పోరాడుతున్న వారికి మద్దతుకు మంచిర్యాల ఎమ్మెల్యే కొరిక మేరకు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో పాల్గొన్నారు.

శుక్రవారం లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట సర్పంచ్ అభ్యర్థిని నెలీమేల రాజు కత్తెర గుర్తు ఓటు వేసి గెలుపిచలని ఇంటి ఇంటికి వెళ్ళి ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ,ఇంకా రాబోయే రోజులలో చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు,బలపరిచిన అభ్యర్థుల యొక్క గుర్తులపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,ఆర్ టి ఓ నెంబర్ అంకతి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చెల్ల నాగభూషణం,మండల అధ్యక్షుడు పింగిలి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దసరి పూర్ణచంద్,వైస్ చైర్మన్ ఎండీ ఆరిఫ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బాబా ఫక్రుద్దీన్ సాహేర్ వర్ధి వుర్సు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 6 డిసెంబరు 2025**మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ మైనారిటీ నాయకుడు మొహమ్మద్ దస్తగిరి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో యదావిధిగా పుప్పాలగూడ పెద్ద గుట్టలో ఆదివారం రోజున రాత్రి బాబా ఫక్రుద్దీన్ సాహేర్ వర్ధి వుర్సుకి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భముగా స్థానికులు పురజనులు అందరూ హాజరు కావలసినదిగా మనవి చేయడం జరిగినది. ఇట్టి వుర్సు సోమవారము రోజు కూడా వేడుకలు జరుపు కుంటామని తెలియ జేసినారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి మంత్రి దామోదర్ రాజనర్సింహ




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 06 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** విద్యనే ఆయుధంగా చేసుకుని, అజ్ఞానం, అణచివేత, వివక్షత పై సమర ప్రకటన చేసిన, యుగపురుషుడు, డాక్టర్ అంబేద్కర్ అని, లక్షలాది అణగారిన ప్రజలకు, ఆత్మవిశ్వాసం కలిగించి, హక్కులంటే ఏమిటో బోధించి, భారత ప్రజాస్వామ్యానికి, బలమైన పునాది వేసిన, గొప్ప మహాత్ముడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన అన్నారు, విద్యుత్ ఎదగండి, సంఘటితం అవ్వండి, పోరాడండి" అనే ఆయన సందేశం, నేటికీ కోట్లాదిమందికి మార్గదర్శకంగా నిలుస్తోందని, మంత్రి కొనియాడారు, నేడు ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు...
..

# పల్లెల్లో జోరుగా గ్రామపంచాయతీ సమర పోరు ఇద్దరు పోటీలో కాంగ్రెస్ అభ్యర్థులే





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 6 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :**గ్రామపంచాయతీ పల్లెపోరులో భాగంగా ఎన్నికల ప్రచారం హెూరాహెూరీగా జరుగుతుంది, ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని టేక్మాల్,మండలం కుసంగి, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సయ్యద్ అభేద బేగం, సంగమేశ్వర్ గౌడ్, లు బరిలో నిలిచారు. మొదటి విడత ఈనెల 11వ తేదీ ఎన్నికలు పోలింగ్ ఉండడంతో,ఎన్నికల ప్రచారం ఇంటింటా జోరుగా కొనసాగుతుంది. బరిలో నిలిచిన ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు మాట్లాడుతూ.. మాకు మంత్రి గ్రామస్తుల మద్దతు ఉందని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు,గెలుపు నాదంటే నాదే అనే ధీమాను సైతం వ్యక్తం చేశారు,సర్పంచ్ గా గెలుపొందితే ఈ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతామని అంటున్నారు, గ్రామంలో మరింకెన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు...

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన గిఫ్ట్ మొగిలి గుండ్ల సర్పంచ్ఏకగ్రీవంగా ఎన్నికైన రాచ య్య



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 6 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లిమండలం మొగిలి గుండ్ల గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన బహుమానం స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారికి అవకాశం కల్పించడం మొగిలి గుండ్ల గ్రామ ప్రజలు రాచ య్యను ప్రేమించి అన్ని వర్గాల ప్రజలు మమేకమై గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షినియమని నూతనంగా సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికైన రాచ య్య తెలిపారు గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నెరవేరుస్తానని గ్రామా అభివ ృద్ధిలో పూర్తి సహాయ సహకారాలు అందించి గ్రామాన్ని సస్యశ్యామలంగా పరిసరాలు పరిశుభ్రంగా గ్రామ అభివ ృద్ధికి నా వంతు సాయ శక్తుల క ృషి చేస్తానని అందరి క్షేమం కోసం నేను సైతం వెన్నట్టు ఉండి నా గ్రామ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తాను అని తెలిపారు నాకు అప్పగించిన ఈ బాధ్యతను స్వీకరించి గ్రామ ప్రజలకు పెద్ద కొడుకుల పెద్దన్నల తమ్ముడిలా నా వంతు క ృషి చేస్తానని తెలిపారు

# సమానత్వం న్యాయం కోసం పోరాడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





**వికారాబాద్ నియోజకవర్గం డిసెంబర్ 6(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/ఘనంగా అంబేద్కర్ 70 వర్ధంతి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తక్కలి శివ భారతదేశ ప్రజల సమానత్వం న్యాయం కోసం పోరాడిన ఏకైక వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మండల యువజన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తక్కలి శివ కొనియాడారు. శనివారం 70 అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పలువు రాజకీయ నాయకులు అభిమానులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తక్కలి శివ మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశనికి అంబేద్కర్ చేసిన దిశా నిర్దేశం భవిష్యత్తు భారతదేశాన్ని పొదిలం చేసేలా వారు చూపిన మార్గం సదా ఆచరణీయం అన్నారు. అంబేద్కర్ ఆదర్శాలను ఆశయాలను ముందుకు తీసుకెళుతూ వివక్షలేని వికసిత భారత్ వైపు అడుగులు వేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కోట్లాదిమంది జీవితాల్లో వెలుగుల నుంచి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త ఉపాధ్యాయులకు అభినందన సన్మానం: డా రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో 116 మందికి పురస్కారాలు

## డాక్టర్ రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘన సత్కారం




**డిసెంబర్ 06 హైదరబాద్ (ప్రజాబలం ప్రతినిధి)** విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులను గౌరవించేందుకు డాక్టర్ రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నేషనల్ ఎడ్యుకేటర్స్ అవార్డ్ 2025' కార్యక్రమం సికింద్రాబాద్ లోని కేంద్ర హిందీ శిక్షణ సంస్థలో జరిగింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3.40 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 116 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా. రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ అధ్యక్షులు డా. అజిత్ కుమార్ చౌహాన్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యారంగంలో వారు సృష్టిస్తున్న కొత్త ప్రమాణాలను గుర్తించి ఈ అవార్డులు అందిస్తున్నాం. ఉపాధ్యాయుల సేవలు భవిష్యత్ తరాలను నిర్మించే శక్తి అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ బబితా చక్కిలంను, రాష్ట్ర కో ఆర్డినేటర్లను కూడా సన్మానించారు. ఆర్ కే టీ ఎస్ ఎచ్ జీ డైరెక్టర్ బోలా సింగ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల అనుభవాలు, ఆవిష్కరణలను పంచుకోవడానికి ఈ వేదిక సహాయపడుతుందని తెలిపారు. 'ఉపాధ్యాయుల ఐక్యత భవిష్యత్తు బలంగా' అనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోందని చెప్పారు. కార్యక్రమానికి విద్యావేత్త డా. సురభి దత్ ప్రధాన అతిథిగా. డా. రాజీవ్ సింగ్ ప్రత్యేక అతిథిగా హాజరై పురస్కార గ్రహీతల ను అభినందించారు. కార్యక్రమంలో ట్రెజరర్ ప్రమోద్ పాల్, ప్రోగ్రామ్ మేనేజర్ సంతోష్ మానే, జాతీయ ప్రతినిధి డా. ఇంద్రజీత్ సింగ్, పి.ఆర్.ఓ ధనంజయ్ సింగ్ కుశ్వాహా, సలహాదారు గంగా పచౌరీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని గీతాంజలి వశిష్ట సమన్వయం చేయగా, నిర్వహణ బాధ్యతలను స్టేట్ కోఆర్డినేటర్ డా. బసంతి నిర్వర్తించారు. సంస్థ తరఫున ఉపాధ్యాయులు అధికారిక వెబ్సైట్ www.rktshgindia.orgలో ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకుని జాతీయ ఉపాధ్యాయసమూహంలో సభ్యులవ్వాలని పిలు పునిచ్చారు.




## డా రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ అవార్డు: వైష్ణవి స్కూల్ ప్రిన్సిపాల్ సోనుకుమార్ యాదవ్‌కు ఘన సన్మానం



**డిసెంబర్ 06 పటాన్ చెరు (ప్రజాబలం ప్రతినిధి)** దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వృత్తిలో నిస్వార్థ సేవలు అందిస్తున్న అధ్యాపకులను గౌరవించేందుకు డా? రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని అశోకా హెూటల్లో నిర్వహించిన 'నేషనల్ ఎడ్యుకేటర్స్ అవార్డు - 2025' కార్యక్రమం విజయవంతమైంది. ఈ వేదికపై 116 మంది ఉపాధ్యాయుల విశిష్ట సేవకులకు పురస్కారాలు ప్రదానం చేయబడ్డాయి. ఈ అవార్డు గ్రహీతలలో రామచంద్రాపురం, బీరంగూడ లోగల వైష్ణవి స్కూల్ ప్రిన్సిపాల్ సోనుకుమార్ యాదవ్ ఒకరుగా నిలిచారు. విద్యా రంగంలో ఆయన చేసిన విశేష కృషికి మరియు నూతన ప్రమాణాలను నెలకొల్పినందుకు గాను ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. ఈ సందర్భంగా, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుశీల్ వర్మ , స్కూల్ ఇంచార్జ్ మేఘన ,మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రిన్సిపాల్ సోనుకుమార్ యాదవ్ గారిని ప్రత్యేకంగా అభినందించారు. సుశీల్ వర్మ గారు మాట్లాడుతూ, సోనుకుమార్ యాదవ్ గారికి ఈ అవార్డు దక్కడం మా వైష్ణవి గ్రూప్‌కే గర్వకారణం. ఇది ఆయన విద్యాబోధన పట్ల, విద్యార్థుల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం. ఆయన నాయకత్వంలో మా సంస్థ మరింత ఎత్తుకు ఎదుగుతుందని ఆశిస్తున్నాము అని అన్నారు. సమాజానికి వెలుగునిచ్చే సూర్యకిరణాలుగా ఉపాధ్యాయులను కీర్తించిన ఈ కార్యక్రమంలో సోనుకుమార్ యాదవ్ గారి విజయం, వైష్ణవి స్కూల్స్ యొక్క నాణ్యమైన విద్యకు మరోసారి గుర్తింపు తెచ్చిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06** : భారతదేశానికి మహెూన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సహకార అధికారి హనుమంత రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారత దేశానికి రాజ్యాంగం అందించారని,మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు.సంఘసంస్కర్తగా అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని,న్యాయవాదిగా,అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా ఎన్నో పదవులలో దేశానికి సేవలు అందించారని తెలిపారు.దేశానికి విశేష సేవలు అందించినందుకు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న తో గౌరవించుకోవడం జరిగిందని,దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఐ.టి.డి.ఎ.పల్స్ యాప్ ద్వారా విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై పర్యవేక్షణ

### ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06** : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్,నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ లలోని గిరిజన పాఠశాలలలు/ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్ ను ప్రారంభించడం చేయడం జరిగిందని,ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ అధికారులు ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఫోటోలు యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ లో ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, ఆహారంలో నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజు వారీగా ప్రాజెక్టు అధికారి పేషి స్వయంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ అధికారులు "ఎ.ఐ." ద్వారా అప్లోడ్ చేసిన ఆహార పదార్థాలు, నాణ్యతను పర్యవేక్షించడం జరుగుతుందని,వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06** : ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి సేవలను పొందడం ప్రతి పౌరుడి హక్కు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి.జి.మధు, ఇన్స్పెక్టర్ లు ఎం.స్వామి,ఎన్.కిరణ్ రెడ్డి,కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 3వ తేది నుంచి 9వ తేదీ వరకు జిల్లాలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ సేవలను పొందడం ప్రతి పౌరుడు హక్కు అని, దేశ పౌరులకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే 1064 నంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చుని,ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏకగ్రీవానికి వేలం పాట 35 మంది పై కేసు నమోదు

సిద్దిపేట ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన సిద్దిపేట అర్బన్ మండలం పాండవపురం(బొగ్గులోనిబండ) చెందిన 35 మంది పై చేసిన త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసారు. పాండవపురం గ్రామస్తులు సర్పంచ్ పోటీకి వేలం పాట నిబంధన పెట్టారు. అందె శంకరయ్య అనే వ్యక్తి సర్పంచ్ పదవి కోసం 16 లక్షలు పాట పాడి నామినేషన్ వేసాడు. ఇక ఊర్లో ఎవరు నామినేషన్ వేయవద్దు అంటూ గ్రామస్తులు నిబంధన పెట్టారు. బైరి రాజు అనే వ్యక్తి మొదట ఒప్పుకొని తర్వాత విభేదించి నామినేషన్ వేసాడు. దాంతో గ్రామస్థులు బైరి రాజు పై ఆగ్రహం వ్యక్తం చేపారు. కుల బహిష్కరణ చేసారు. విషయం తెలుసుకుని త్రి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసారు. తొమ్మిది బైకులు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు.

### కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసిన మంత్రి పొన్నం

కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిసారు. తరువాత వారంతా ముగ్గురు అమ్మలు కొలువైన మహాశక్తి ఆలయంలో అమ్మవారు లను దర్శించుకున్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ కి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అందచేసారు.

### జిల్లా పంచాయతీ అధికారి (డిపివో) సాయిబాబా సస్పెండ్

సంగారెడ్డిజిల్లా పంచాయతీ అధికారి (డిపివో) సాయిబాబా సస్పెండ్ కు గురిఅయ్యారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుంచి డిపివో సాయిబాబా క్రమం తప్పకుండా కార్యాలయానికి హాజరు కావడం లేదని జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తరచుగా సెలవు కోరడం వల్ల, పరిపాలనా లో ఆటంకాలు ఎదురవుతు న్నాయని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ డైరెక్టర్ శ్రీజన డిపివో ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

